RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 54 | ఆదివారం, మార్చి 24, 2024 | పేజీలు : 4

## పాతబస్తీలో డ్రగ్స్ విక్రేత అరెస్ట్

హైదరాబాద్: డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని ఛత్రినాక పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పాతబస్తీ పరిధి ఉప్పుగూడలో డ్రగ్స్ అమ్ముతున్న ఆశిష్ ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 19 గ్రాముల ఎండిఎంఏ, 6 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ కలకలం రేపుతోంది.

### సీఎం రేవంత్ రెడ్డిపై వీ హనుమంతరావు

## సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ మార్చి, 23:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదని వీహెచ్ ఆరోపించారు. రేవంత్ కొంత మంది నాయకుల వద్దకు వెళ్లి.. తన స్థాయిని దిగజార్చుకుంటున్నారని పేర్కొన్నారు. రేవంత్‌తో చాలా విషయాలు మాట్లాడాలి. అపాయింట్‌మెంట్ అడిగితే ఇవ్వడం లేదు. తక్కువ టైమ్‌లో సీఎం అయింది రేవంత్ రెడ్డి ఒక్కరే. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించింది కూడా ఆయనే అని స్పష్టం చేశారు. కానీ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలను చూసి కాంగ్రెస్ కార్యకర్తలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ క్యాడర్‌కు న్యాయం చేయకుండా.. పార్టీలు మారి వస్తున్నవారికి రేవంత్ ప్రాధాన్యత ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి ఒక్క సైడ్ వినకుండా రెండు సైడ్స్ వినాలని కోరుతున్నా. పార్టీ కార్యకర్తలలకు అన్యాయం చేయకండి. తాను రేవంత్ రెడ్డికి వ్యతిరేకం కాదు ఎవ్వరికి అన్యాయం జరగొద్దనేది తన ఆవేదన అని వీ హనుమంతరావు స్పష్టం చేశారు.

### మరో మూడు రోజులు...

## ఇడి కస్టడీలో కవిత

**హైదరాబాద్ మార్చి, 23 :** వారం రోజులుగా ఎంఎల్‌సి కవితను విచారిస్తున్నామని, కానీ ఆమె సహకరించడంలేదని రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టుకు ఇడి తరపు న్యాయవాది తెలిపారు. రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ఇడి హాజరుపరిచింది. బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత కేసులో ఇడి వాదనలు వినిపించింది. ఈ రోజులతో ఆమె ఏడు రోజుల కస్టడీ ముగియనుండడంతో మరో ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఇడి కోర్టును కోరింది. దీంతో మరో మూడు రోజుల



పాటు కస్టడీ తీసుకోమ్మని ఇడికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కొందరితో కలిసి కవితను విచారించాల్సి ఉందని, కుటుంబ వ్యాపార లావాదేవీలపై విచారణ చేయాల్సి ఉందని, కానీ కవిత కుటుంబ సభ్యులు కూడా సహకరించడంలేదని, సమీర్ మహేంద్రను విచారించాల్సి ఉందన్నారు. కవిత తన ఫోన్ డేటాను డిలీట్ చేశారని ఇడి తరపు న్యాయవాది పేర్కొన్నారు. ఆమెకు మెడికల్ టెస్టులు నిర్వహిస్తున్నామని, వైద్యులు సూచించిన ఆహారాన్ని అందిస్తున్నామని వివరించారు. కవిత తరపు న్యాయవాది కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇడికి నోటీసులు ఇవ్వాలని న్యాయవాది కోర్టును కోరారు.

## సికింద్రాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా పద్మారావు గౌడ్

**హైదరాబాద్ మార్చి, 23 :** సికింద్రాబాద్ పార్లమెంటు స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావు గౌడ్ ను బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రకటించారు. పార్టీ శాసన సభ్యులు ప్రజాప్రతినిధులు ఇతర ముఖ్యనేతలతో జరిగిన



సమావేశంలో చర్చించి అందరి అభిప్రాయం సేకరించిన అనంతరం కెసిఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ సీనియర్ నేతగా, ఉద్యమ కాలం నుంచి పార్టీకి విధేయుడుగా ఉంటూ అందరివాడిగా పద్మారావు గౌడ్ గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్, బిజెపి పార్టీలను ఎదుర్కొనేందుకు సరైన నాయకుడి కోసం అన్వేషించిన కెసిఆర్.. అందరి ఏకాభిప్రాయం మేరకు సికింద్రాబాద్ నుంచి పద్మారావు గౌడ్ ను లోక్ సభ ఎన్నికల బరిలోకి దింపేందుకు నిర్ణయించుకున్నారు. కాగా, బిజెపి నుంచి కిషన్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి దానం నాగేందర్ పోటీ చేస్తున్నారు.

### మాస్కో ఉగ్రదాడి ఘటనలో...

## 115కు పెరిగిన మృతుల సంఖ్య

## 11 మంది అరెస్ట్



రష్యా రాజధాని మాస్కోలో జరిగిన భారీ ఉగ్రదాడి ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 115కు పెరిగినట్లు క్రెమ్లిన్ అధికారులు తాజాగా ప్రకటించారు. సుమారు 140 మందికి పైగా గాయపడినట్లు తెలిపారు. మరోవైపు ఈ ఘనటలో ఇప్పటి వరకూ 11 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అరెస్టైనవారిలో నలుగురు ఉగ్రవాదులు ఉన్నట్లు సమాచారం. శుక్రవారం రాత్రి ప్రముఖ రష్యన్ రాక్ బ్యాండ్ ఫిక్‌నిక్ సంగీత కార్యక్రమం జరుగుతున్న క్రాకస్ సిటీ కన్సర్ట్ హాల్‌లోకి ప్రవేశించిన దుండగులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనకు తామే బాధ్యులమని ఐఎస్ఐఎస్ ప్రకటించింది. తొలుత కన్సర్ట్ హాల్‌లోకి ప్రవేశించిన దుండగులు అక్కడున్నవారిపై కాల్పులు జరిపి బీభత్సం సృష్టించారు. మ్యూజిక్ షో ముగియడంతో బయటకు వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా కాల్పులు జరిపారు. అయితే ఏం జరుగుతుందో తెలియక అక్కన్నవారు సీట్ల మధ్య దాక్కున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. హాలులో చిక్కుకున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**నెలక్రితమే హెచ్చరించామన్న అమెరికా..**

ఈ ఉగ్రదాడి ఘటనపై అగ్రరాజ్యం అమెరికా స్పందించింది. ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని నెల రోజుల క్రితమే రష్యాను హెచ్చరించినట్లు తెలిపింది. మాస్కోలో ఉగ్ర ఘటనపై వైట్‌హౌస్ జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి అడ్రియెన్నీ వాట్సన్ మాట్లాడుతూ.. మాస్కోలో ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని నెల రోజుల క్రితమే అమెరికా ప్రభుత్వానికి నిఘా వర్గాల నుంచి సమాచారం అందినట్లు చెప్పారు.

## మాస్కో ఉగ్ర దాడికి ప్రధాని మోడీ ఖండన



మాస్కోలో జరిగిన ఉగ్ర మారణ కాండను భారత్ తీవ్రంగా గర్హిస్తున్నదని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం వెల్లడించారు. ఈ విషాద సమయంలో రష్యా ప్రభుత్వానికి, ప్రజలకు మోడీ సంఘీభావం తెలిపారు. మీడియా వార్తల ప్రకారం, దుండగులు శుక్రవారం మాస్కోలోని ఒక పెద్ద కచేరి మందిరంలోకి చొరబడి జనంపైకి కాల్పులు జరపగా 60 మందికి పైగా హతులైనట్లు, 100 మందికి పైగా గాయపడినట్లు తెలుస్తోంది. దుండగులు ఆ హాలుకు నిప్పు పెట్టారు కూడా. “మాస్కోలో ఆ దారుణ ఉగ్ర మారణకాండను వేము తీవ్రంగా ఖండిస్తున్నాం. బాధితులు కుటుంబాల పట్ల సానుభూతి తెలియజేస్తున్నాం’ అని మోడీ ‘ఎక్స్’ పోస్ట్‌లో పేర్కొన్నారు. ‘ఈ విషాద సమయంలో రష్యన్ ఫెడరేషన్ ప్రభుత్వం, ప్రజల పట్ల భారత్ సంఘీభావం వ్యక్తం చేస్తోంది’ అని మోడీ తెలిపారు.

### విద్యుత్ శాఖలో తెలంగాణ సర్కార్...

## కీలక నిర్ణయం



**హైదరాబాద్ మార్చి, 23 :** విద్యుత్ శాఖలో నియామకాలపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ శాఖలో కారుణ్య నియామకాలను రద్దు చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏప్రిల్ 29, 2020న ఉత్తర్వులు వెలువరించింది. తాజాగా ఆ ఉత్తర్వులను కాంగ్రెస్ సర్కార్ ఉపసహంరించుకుంది. దీంతో ఈ శాఖలో కారుణ్య నియామకాలు కొనసాగనున్నాయి. ఇందుకు సంబంధించిన యూనిఫాం పాలసీపై ఫోకస్ పెట్టాలని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ పరిధిలోని అన్ని కార్యాలయాలకు CMD ఆదేశాలు జారీ చేశారు. గతంలో కారుణ్య నియామకం కోసం అర్జీ పెట్టుకున్నవారికి.. మరో విడుత అప్లికేషన్ ఫార్మాట్‌ను రెడీ చేయాలని సూచించారు. మరోసారి దరఖాస్తు పెట్టుకునేందుకు వారికి చాన్స్ ఇవ్వనున్నారు. చనిపోయిన విద్యుత్ ఉద్యోగల జీవిత భాగస్వాములు/పిల్లలకి మాత్రమే కాకుండా విధి నిర్వహణకు శారీరకంగా స్థోమత లేని ఎంప్లాయిస్ విషయంలోనూ కారుణ్య నియామకాలు చేపట్టాలని CMD జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో ఆయా కుటుంబాలకు భారీ ఊరట దక్కనుంది. పురపాలికలు, పంచాయతీ రాజ్, స్థానిక సంస్థల్లో లేదా ఏదేని గవర్నమెంట్ శాఖల్లో పనిచేస్తూ చనిపోయిన, లేదా ఏదైనా కారణంతో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ఉద్యోగి భాగస్వామి లేదా పిల్లల్లో ఒకరికి జాబ్ కల్పించడమే కారుణ్య నియామకం. ఉద్యోగి మృతితో మానసిక కుంగుబాటుతో పాటు జీతం రాక వారి ఫ్యామిలీలు ఆర్థిక ఇక్కట్లు పడుతున్నాయి. అందుకే వారి కోసం మానవతా దృక్ఫథంలో ఆలోచించి కారణ్య నియామకాలు చేపడుతూ ఉంటారు.

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై...

## సుప్రీంకోర్టులో ఫిర్యాదు



**న్యూఢిల్లీ మార్చి, 23 :** రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన నాలుగు బిల్లులకు కారణం చెప్పకుండా నిలిపివేసినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై చర్యను కోరుతూ కేరళలోని సిపిఎం ప్రభుత్వం అనూహ్య రీతిలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రపతి చర్యను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించాలని కోరుతూ కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. యూనివర్సిటీ చట్టాలు(సవరణ)(నంబర్.2) బిల్లు, 2021, కేరళ సహకార సొసైటీల (సవరణ) బిల్లు, 2022, యూనివర్సిటీ చట్టాలు (సవరణ) బిల్లు, 2022, యూనివర్సిటీ చట్టాలు (సవరణ) (నంబర్ 3) బిల్లు, 2022 వంటి నాలుగు బిల్లులకు ఎటువంటి కారణాలు చెప్పకుండా ఆమోదం తెలియచేయకపోవడాన్ని రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రకటించాలని తన పిటిషన్‌రాష్ట్ర ప్రభుత్వం అర్థించింది. ఈ పిటిషన్‌లో ప్రతివాదులుగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతికి కార్యదర్శి, కేరళ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, ఆయన అదనపు కార్యదర్శిని ప్రతివాదులుగా సిపిఎం సారథ్యంలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చేర్చింది. రాష్ట్రపతి ఆమోదం కోసం ఈ నాలుగు బిల్లులతోపాటు మొత్తం ఏడు బిల్లులను పెండింగ్‌లో పెట్టిన గవర్నర్ ఖాన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తన పిటిషన్‌లో కోరింది. సుదీర్ఘకాలంపాటు, నిరవధికంగా బిల్లులను ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టడం, కొన్నిటిని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించడం వంటి గవర్నర్ చర్యలు రాజ్యాంగంలోని 14వ అధికరణను ఉల్లంఘించడమేనని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి వచ్చే నాలుగు బిల్లులను కేంద్ర ప్రభుత్వ సలహాతో రాష్ట్రపతి పెండింగ్‌లో ఉంచడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని కూడా కేరళ ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది.


## జైళ్లు నన్ను బంధించలేవు: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ మార్చి, 23 :** ‘ఏ జైలూ నన్ను ఎంతోకాలం బంధించి ఉంచలేదు, ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు త్వరలోనే బయటకు వస్తా’నని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి జైలులో ఉన్న కేజ్రీవాల్ తన భార్య సునీత ద్వారా ఓ సందేశాన్ని పంపించారు. ఆమె ఒక వీడియోలో కేజ్రీవాల్ సందేశాన్ని చదివి వినిపించారు. ‘కస్టడీలో ఉన్న మీ కుమారుడు, సోదరుడు కేజ్రీవాల్ ఈ సందేశాన్ని పంపించారు’ అని ఆమె చెప్పారు. కేజ్రీవాల్ సందేశంలో ఏం చెప్పారంటే” నా ప్రియమైన దేశ ప్రజలారా, నేను జైలులో ఉన్నా లేకున్నా దేశానికి సేవ చేస్తూనే ఉంటా. నా జీవితం ఈ దేశానికి అంకితం. నా ప్రతి రక్తపు బొట్టు ఈ దేశానికి అంకితం.

## కేజ్రీవాల్ అరెస్టు ఓ విడ్డూరం: అన్నా హజారే

**ముంబై మార్చి, 23 :** జన్ లోక్‌పాల్ ఉద్యమంలో పాల్గొన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఒక అవినీతి కేసులో అరెస్టు కావడం విడ్డూరంగా ఉందని సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండు చేశారు. కోట్లాది మంది భారతీయుల నమ్మకాన్ని కేజ్రీవాల్ కమ్ముచేశారని శనివారం ఒక ప్రకటనలో ఆయన ఆరోపించారు. రాజకీయ ఆకాంక్షలే 2011 అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని దెబ్బతీశాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రభుత్వ ఎక్సైజ్ విధానానికి సంబంధించిన అవినీతి కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు కవాడం తనను ఎతంగానో బాధించిందని హజారే తెలిపారు. అవినీతి అంతమే లక్ష్యంగా చేపట్టిన జన్ లోక్‌పాల్ ఉద్యమంలో తన సహచరుడు ఇలా అవినీతి కేసులో అరెస్టు కావడం వింతగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. జన్ లోక్‌సాల్ ఏర్పాటు కోసం మొదలైన ఉద్యమం గత దశాబ్దం ప్రారంభంలో అప్పటి కాంగ్రెస్ సారథ్యంలోని యుపిఎ ప్రభుత్వాన్ని వణికించింది. ఆ ఉద్యమం నుంచే అన్నా హజారే, కేజ్రీవాల్, మనీష్ సిసోడియా కీలక నాయకులుగా ఆవిర్భవించారు. ఆనంతర కాలంలో కేజ్రీవాల్ సిసోడియాతో కలసి ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)ని స్థాపించి ఎన్నికలకు వెళ్లారు. కాని ఆ ఉద్యమం రాజకీయ మలుపు తిరగడంతో హజారే దానికి దూరం జరిగిపోయారు. జన్ లోక్‌పాల్ ఉద్యమానికి రాజకీయ ప్రత్యామ్నాయం



విఫలం కావడం దురదృష్టకరమని, రాజకీయ ఆకాంక్షల కారణంగా అవినీతి వ్యతిరేక ఉద్యమం నాశనమైందని కేజ్రీవాల్‌ను ఉద్దేశించి హజారే విమర్శలు గుప్పించారు. కోట్లాది మంది భారతీయులకు కేజ్రీవాల్ నమ్మకద్రోహం చేశారని ఆరోపిస్తూ ఢిల్లీ ఎక్సైజ్ పాలసీపై 2022 ఆగస్టులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు తాను రాసిన లేఖను హజారే ప్రస్తావించారు. తన పుస్తకం స్వరాజ్‌లో ఎక్సైజ్ పాలసీకి సంబంధించి కేజ్రీవాల్ రాసిన నైతిక సూత్రాలను తన లేఖలో హజారే ప్రస్తావించారు. ఈ అవినీతి వ్యవహారం తనను దిగ్భ్రాంతికి లోను చేసిందని ఆయన చెప్పారు. ఈ వ్యవహారాన్ని లోతుగా దర్యాప్తు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని హజారే కోరారు.

## సంపాదకీయం

# పాతికేళ్లు ఆలస్యమైనా, సరైన తీర్పు...!

జేఎంఎం ముడుపుల కేసుపై 1998 నాటి దురదృష్టకర తీర్పును తోసిపుచ్చుతూ మార్చి 5న సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చిన తీర్పు స్వాగతించాల్సినది. నిజానికి ఎప్పుడో జరగాల్సిన దిద్దుబాటిది. 1998 తీర్పు అత్యంత లోపభూయిష్టమైనది. 105(2), 194(2) అధికరణాలకు కోర్టు ఆ రోజు వక్రభాష్యం చెప్పింది. చట్టసభ సభ్యులు పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభలో ఓటు వేసే లేదా ప్రసంగించే సందర్భాల్లో లంచం తీసుకుంటే నేర విచారణ నుంచి వారికి మినహాయింపు ఉంటుందని ప్రకటించింది. తద్వారా చట్టసభలో తమ ఓటును లేదా ప్రసంగాన్ని ప్రభావితం చేయటానికి సభ్యులు లంచం తీసుకున్నా ఎటువంటి చట్టపరమైన చర్యలూ తీసుకోకుండా 1998 తీర్పు సంపూర్ణ రక్షణ కల్పించింది. ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఉండాల్సిన రక్షణకు ఇది దిగ్భ్రాంతికర వ్యాఖ్యానం. ఆ తీర్పు తప్పని చెప్పటం ద్వారా కోర్టు ఇప్పుడు సరైన రీతిలో వ్యవహరించింది. రాష్ట్రంలో, జాతీయ స్థాయిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు, నియమితులైన అధికారులు అందరూ ప్రజాసేవకులే. అధికారంలో ఉన్నారు కాబట్టి వారి చర్యలకు పూర్తిస్థాయి రక్షణ అంటే ఆమోదయోగ్యం కాదు. తాను అధ్యక్షుడిగా ఉన్నప్పుడు చేసిన పనులన్నిటికీ సంపూర్ణ రక్షణ ఉండాలని డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు డిమాండ్ చేస్తున్నారు. అమెరికా సుప్రీంకోర్టు వచ్చే కొన్ని వారాల్లో ఆ కేసును విచారిస్తుంది. ట్రంప్ కేసు తీర్పులో కొత్తగా చేసే నిర్ణయం ఏమీ లేదు: అధ్యక్షుడు దైవాంశసంభూత చక్రవర్తి కాడు, ఎల్లకాలం సంపూర్ణ రక్షణ లభించదు. దీనర్థం, ప్రభుత్వాధికారులు, చట్టసభ సభ్యులకు ఎటువంటి రక్షణా వద్దనటం కాదు. విధి నిర్వహణలో భాగంగా చట్టబద్ధంగా తీసుకునే నిర్ణయాలు, చర్యలకు సంబంధించి వారిపై సివిల్, క్రిమినల్ కేసులు దాఖలు చేయాలనటం కాదు. సభలో స్వేచ్ఛగా అభిప్రాయాల్ని చెప్పటం, లేదా ప్రశ్న అడగటం, ఓటు వేయటం సందర్భాల్లో అటువంటి రక్షణ చట్టసభ సభ్యులకి వర్తిస్తుంది. కానీ ఒక నిర్దేశిత రీతిలో ఓటు వేయటానికి, లేదా సభలో మాట్లాడటానికి, ఓ ప్రశ్న లేవనెత్తటానికి లంచాన్ని అంగీకరిస్తే, ఆ రకంగా లంచం తీసుకోవటానికి చట్టపరమైన చర్యల నుండి రక్షణ లభించదు. లంచం తీసుకోవటం ప్రజాసేవకుడి అధికారిక బాధ్యతల్లో భాగం కాదు. లంచం తీసుకునే వ్యక్తి ఏ స్థాయి ప్రజాసేవకుడైనా, అది నేరం. రాజ్యాధినేత వంటి బాధ్యతల్లో ఉన్న కొందరు ప్రజాసేవకులకు వాళ్ల పదవీ కాలంలో ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ ఉండవచ్చు, కానీ అధికారం నుంచి వైదొలిగాక ఆ రక్షణ కొనసాగదు. చట్టబద్ధ చర్యలు లంచాలకు మాత్రమే కాకుండా, సభ్యుల ఇతర చట్టవిరుద్ధ చర్యలకు కూడా వర్తిస్తుంది. ఉదాహరణకు, జో బైడెన్ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ధ్రువీకరించకుండా అమెరికా కాంగ్రెస్‌ను అడ్డుకునే ఉద్దేశంతో జనవరి 6, 2021న మూకలతో అరాచకత్వాన్ని రెచ్చగొట్టాడని, క్యాపిటల్‌పై దాడిని ప్రేరేపించాడని ట్రంప్‌పై ఆరోపణ. రాజ్యాంగబద్ధ వ్యవస్థను కూల్చటానికి నేరాన్ని ఎగదోసేందుకు బరితెగించాడు. అటువంటి చర్యలకు ప్రాసిక్యూషన్ నుంచి ఎటువంటి రక్షణా ఉండదు. అయితే, అధికారంలో ఉన్నప్పుడు తీసుకునే కొన్ని రకాల చర్యలకు భవిష్యత్తులో న్యాయ విచారణ నుంచి రక్షణ ఉండాలి. ఉదాహరణకు, తమ దేశానికి వ్యతిరేకంగా యుద్ధం చేసే తీవ్రవాదులను చంపేందుకు అమెరికా అధ్యక్షులు కొన్ని సందర్భాల్లో ఆదేశాలివ్వొచ్చు. అటువంటి కేసులకు సంబంధించి కీలక నాయకత్వ స్థానాల్లో ఉన్న కొద్దిమందికి మాత్రం సమాచారం తెలియచేస్తుంటారు. అందుకు ఎప్పటినుంచో ఓ పద్ధతి ఉంది. అదేవిధంగా, తీవ్రవాద ముప్పును తొలగించటానికి కొందరు వ్యక్తులు లక్ష్యంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక ఆపరేషన్లకు భారత్‌లో ప్రధానమంత్రి అనుమతి మంజూరు చేయాల్సి ఉండవచ్చు. అటువంటి అధికారం ప్రధాని ప్రమాణ స్వీకారంలో భాగమైన అధికారిక చర్యే అవుతుంది. కాబట్టి భవిష్యత్తులో క్రిమినల్ న్యాయ విచారణ చర్యల నుంచి పూర్తిస్థాయి రక్షణ ఉండాలి. సుప్రీంకోర్టు నిర్ణయం ఏ రకంగానూ ప్రభుత్వాధి కారుల, చట్టసభ సభ్యుల అధికారాన్ని బలహీనపరచదుబీ అవినీతి, అధికార దుర్వినియోగాలకు సంబంధించి జవాబుదారీతనాన్ని పెంచుతుంది. లంచం తీసుకోవటానికి సంబంధించి మాత్రమే ప్రాసిక్యూషన్ వర్తిస్తుంది, ఆ తర్వాత సభ్యుడు ఎవరికి ఓటు వేశారన్నది ఆ పరిధిలోకి రాదు. ఈ మొత్తం సుదీర్ఘ పరిణామంలో ఒకే ఒక్క బాధాకర అంశం- న్యాయ వ్యవస్థ అలసత్వం. ప్రజాజీవితంలో నిజాయతీ, జవాబుదారీతనానికి సంబంధించిన ఒక కీలక అంశంపై ఇంగితజ్ఞానానికి సైతం అర్థమయ్యే తప్పుడు తీర్పుని తిరగరాయటానికి 25 ఏళ్లు పట్టటం న్యాయ వ్యవస్థకి గౌరవం కాదు. శిబూ సోరెన్ (జేఎంఎం ముడుపుల కేసులో ప్రధాన నిందితుడు) కోడలు సీతా సోరెన్ న్యాయ విచారణ నుంచి తనకు రక్షణ కోరిన సందర్భం నుంచే ఆ కేసు రావటం యాదృచ్ఛికం. 2012 రాజ్యసభ ఎన్నికల్లో ఒక ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ఒక స్వతంత్ర అభ్యర్థికి ఓటు వేయటానికి సీతా సోరెన్ లంచం తీసుకున్నారన్నది ఆరోపణ.

చివరికి తన పార్టీ అభ్యర్థికే ఆమె ఓటు వేశారుబీ కానీ లంచం తీసుకున్నారనటానికి ఆధారాలుంటే, ఎవరికి ఓటు వేశారన్నది ప్రాసిక్యూషన్‌కి అసంగతం.

# మల్లారెడ్డి అన్యాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక ఎండ కొడుతుంది: వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట, (గరుడ వార్త) :** మేడ్చల్ నియోజకవర్గాన్ని మల్లారెడ్డి నిలువునా దోపిడీ చేశాడంటూ మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ఆరోపించారు. శనివారం శామీర్ పేట మండలం తూముకుంట లోని మొగుళ్ళ వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మల్లారెడ్డి మంత్రిగా ఐదేళ్లపాటు ఉంటూ నియోజకవర్గం ను దోచుక తిన్నాడని, నియోజకవర్గానికి ఒక్క డిగ్రీ కళాశాల సైతం తేలేకపోయాడని విమర్శించారు. దొంగలతో చేతులు కలిపి అంతులేని అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆయన ధ్వజమెత్తారు. నియోజకవర్గంలోని మేడ్చల్, శామీర్ పేట, కీసర, ఘట్కేసర్ లకు రోడ్లు వేయలేకపోయాడని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే మేడ్చల్, శామీర్ పేట రోడ్లకు ఆర్మీని ఒప్పించి ఆరు లైన్ల రోడ్లను మంజూరు చేయించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అన్నారు. రాజ్యాంగం ప్రకారం అనుమతులు తీసుకోకుండా మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లను, కళాశాలల భవనాలను నిర్మించి అవినీతికి పాల్పడ్డట్లు ఆరోపించారు. మల్లారెడ్డి తో పాటు ఆయన అల్లుడు, కుమారుడు ఏమి సుద్దపూసలు కారని ఆయన విమర్శించారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతిలో బీఆర్ఎస్ ఓడిపోయి భూ స్థాపితం అవుతుందని జోష్యం చెప్పారు. మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి మల్లారెడ్డి తొడలు కొడుతూ సీఎం రేవంత్ రెడ్డిని దుర్భాషలాడిన మాటలు గుర్తున్నాయని, అందుకు మల్లారెడ్డి మూల్యం చెల్లించక తప్పదని, మల్లారెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు చెప్పారు. మల్లారెడ్డి గతంలో పాల్పడిన అక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బయటకు తీసి తగిన శిక్ష వేయడం తథ్యమని వజ్రెష్ యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాలేష్, మహేందర్ యాదవ్, మహేందర్ రెడ్డి, బండి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బెడద తొలగించాలంటూ అధికారులకు వినతి



**శామీర్ పేట, (గరుడ వార్త) :** గ్రామంలో వీధి కుక్కలతో గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. శనివారం శామీర్ పేట ప్రత్యేక అధికారి కి, పంచాయతీ కార్యదర్శి కి వీధి కుక్కల బెడద తప్పించాలని గ్రామ యువకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువగా ఉండడం వల్ల చిన్నపిల్లలు, పెద్దవాళ్ళు వీధి కుక్క కాటుకి గురవుతున్నారని తెలిపారు. పెద్దమ్మ కాలనీలో కుక్క కరవడంతో చిన్న బాబు మృతి చెందాడని, ఇలాంటి సంఘటన లు తిరిగి పునరావృతం కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటివరకు ఎంతోమందికి వీధి కుక్కలతో గాయ పడ్డారని చెప్పారు. త్వరగా వీధి కుక్కల బెడద గ్రామ ప్రజలకు తప్పించాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మేడ్చల్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ బోయిని శివ, నాయకులు పవన్ గౌడ్, శ్రీకాంత్, విష్ణు, దుర్గ, అశోక్ గౌడ్, మధు, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి



హైదరాబాద్ : మీడియా సమస్యలను పరిష్కరించడానికి కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని టియూడబ్ల్యూజె కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మీడియా డిమాండ్ల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. దేశ వ్యాప్తంగా మీడియా సంస్థలు, జర్నలిస్టుల సంక్షేమం కోరుతూ, షహీద్ భగత్ సింగ్ వర్ధంతి రోజైన మార్చ్ 3న, 'జర్నలిస్ట్స్ డిమాండ్ డే'కు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజె) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు వినతి పత్రాలు సమర్పించారు. అందులో భాగంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డికి టియూడబ్ల్యూజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం ఆయా డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్బంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ప్రెస్ కమిషన్ చివరి నివేదిక 1982లో వెలువడిందని, ఆ తర్వాత దేశంలో ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా రాకతో మీడియా దృష్టాంతంలో పెనుమార్పు వచ్చిందని తెలిపారు. ఇందుకుగాను మీడియా సమస్యలను పరిష్కరించడానికి కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి జర్నలిస్టులకు స్వేచ్ఛ ముఖ్యమైందని, మీడియా సంస్థలు, జర్నలిస్టుల భద్రత, రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. శ్రమకు తగ్గ ఫలితం కోసం వర్కింగ్ జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల కొరకు వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. 2007 సంవత్సరంలో జస్టిస్ మజితియా కమిటీ చేసిన సిఫారసులను వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. పతినిధి బృందంలో ఐజెయు జాతీయ కార్యవర్గ సభ్యులు కె.సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రాజేష్, వి.యాదగిరి, తెలంగాణ చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, హెచ్.యూ.జె అధ్యక్ష, కార్యదర్శులు శిగా శంకర్ గౌడ్, హమీద్ షౌకత్, నాయకులు చారి, మల్లికార్జున్ రెడ్డి, రఫీ, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

**డిమాండ్లు న్యాయమైనవే: మంత్రి కిషన్ రెడ్డి**

మీడియా సంస్థలు, జర్నలిస్టుల క్షేమం కోసం ఐజెయు చేస్తున్న డిమాండ్లు న్యాయపరమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. టియుడబ్ల్యూజె ప్రతినిధి బృందం సమర్పించిన వినతి పత్రాన్ని తాను కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తానని, దాంతో పాటు వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు



**శామీర్ పేట, (గరుడ వార్త) :** స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను అంతట ఘనంగా నిర్వహించారు. శనివారం స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 93 వ వర్ధంతిని తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ లో మున్సిపల్ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పెండం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేని అన్నారు.

స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు శంకర్ గౌడ్, మురళి గౌడ్, ధర్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజు, శ్రీనివాస్, యాదగిరి, నరేందర్ రెడ్డి, సాయి మనీష్, మని తేజ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్ : ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఉప్పల శ్రీనివాస్ గుప్త ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్యుల్లో కూడా పేద ఆర్యవైశ్యులు ఉంటారని గుర్తించి ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు శనివారం అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ –తెలంగాణ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్త కృతజ్ఞతలు తెలిపారు.



## ఆవేశం స్టార్ పొన్నం ప్రభాకర్: పాడి కౌశిక్ రెడ్డి



హైదరాబాద్: బిఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ లో చేరిన ఎంఎల్ఎ దానం నాగేందర్ పై చర్యలు తీసుకోవాలని మరోసారి స్పీకర్ ను కోరుతున్నామని ఎంఎల్ఎ పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన బిఆర్ఎస్ భవనం నుంచి మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పిచ్చి పిచ్చి గా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. ఓట్లేసి మమ్మల్ని ప్రజలు గెలిపించారని, అటువంటి మమ్మల్ని అధికార కార్యక్రమంలో భాగస్వామ్యం చేయెద్దని ఎలా అంటారని ప్రశ్నించారు. ఆర్డిఓకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారని, సిఎస్ కి కంప్లైంట్ చేశానని మంత్రి అంటున్నారని, ప్రమాణానికి భిన్నంగా ప్రవర్తిస్తున్న మంత్రిని ఎందుకు బర్త్ రఫ్ చేయడం లేదని అడిగారు. పొన్నం ప్రభాకర్ ఆవేశాన్ని చూస్తుంటే ఆవేశం స్టార్ అని పిలవాలని పాడి చురకలంటించారు. ఇట్లాంటి పనులు చేస్తేనే కరీంనగర్ ప్రజలు తన్ని తరిమితే ఎక్కడికో పారిపోయారని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీల కు తోడు ఏడో గ్యారంటీ ఈ మంత్రి ఆవేశం అని ఎద్దేవా చేశారు. అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘన చేస్తే ఇబ్బందులు పడతారని, మంత్రి మాటలు వింటే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టు అవుతుందని సూచించారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు శుక్రవారం కమలపూర్ లో కల్యాణ లక్ష్మీ చెక్కులు పంచారని, తులం బంగారం ఏదీ అని పాడి అడిగారు. పోలీసుల అలవెన్స్ లు, పిఆర్సిలు ములుగులో సీతక్క ఇచ్చారని, కరీంనగర్ లో ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. కరీంనగర్ లో లక్ష ఓట్ల మెజార్టీతో ఎంపీ సీట్ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## హుక్కా సెంటర్ పై పోలీసుల దాడి


హైదరాబాద్: నిబంధనలు ఉల్లంఘిస్తున్న 'ఫర్గెట్ మీ నాట్ కేఫ్' అనే హుక్కా సెంటర్ పై ఎస్ఒటి అధికారులు దాడి చేశారు. మాదాపూర్ లోని దుర్గంచెరువు ప్రాంతంలో నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుపుతున్న "ఫర్గెట్ మీ నాట్ కేఫ్ హుక్కా సెంటర్" పై సైబరాబాద్ మాదాపూర్ పోలీస్ టీమ్ దాడి చేసింది. ప్రభుత్వం నిషేధించిన హానికరమైన హుక్కా ఫ్లేవర్డ్ ఉపయోగించడంతో పాటు సమయం ముగిసిన తర్వాత చట్టవిరుద్ధంగా హుక్కా సెంటర్‌ను నడుపడంతో మాదాపూర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. హుక్కా సెంటర్ యజమాని అభినవ్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. హుక్కా సెంటర్ నుంచి 52 హుక్కా పైపులు, 13 హుక్కా ఫ్లేవర్డ్ పెట్టెలు, 04 హుక్కా ఫ్లేవర్ ప్యాకెట్లు, 10 హుక్కా పాట్స్, 03 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఉప్పల్ కు చెందిన అభివన్ రెడ్డి, మియాపూర్ చెందిన దేవులపల్లి చంద్ర శేఖర్ రెడ్డి, అమీన్ పూర్ కు చెందిన అల్లు సందీప్ రెడ్డి, పాతబస్తీ బౌన్సర్ సయ్యద్ అబ్దుల్ గఫూర్ లను పోలీసు అరెస్టు చేశారు.

# బొట్టు బొట్టును ఒడిసిపట్టు.. భవిష్యత్ తరాలకు నీటిని అందించు



ప్రపంచ నీటి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము మార్చి 22 వ తేదీన నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి తీర్మానించినది. ప్రపంచ నీటి దినోత్సవాన్ని అంతర్జాతీయంగా పాటించాలన్న ఆలోచన, పర్యావరణం, ప్రగతి అనే అంశంపై 1992లో రియో డి జెనేరోలో జరిగిన ఐక్యరాజ్యసమితి మహాసభ " (యు ఎన్ సి ఇ డి) లో రూపుదిద్దుకున్నది. ఇందులో భాగంగా, 2010 సంవత్సరాన్ని " ఆరోగ్యవంతమైన ప్రపంచంకోసం, పరిశుభ్రమైన నీరు " అనే, నిర్దిష్ట భావనతో పాటించడం జరుగుతుంది. మనం నివసించే భూగోళంలో 70 శాతానికిపైగా నీరే. అయితే, ఇందులో శుభ్రమైన నీరు చాలా స్వల్ప భాగం మాత్రమే. మొత్తం భూగోళంలోని నీటిలో దాదాపు 2.7 శాతం మాత్రమే శుభ్రమైన నీరు కాగా, ఇందులోనూ 75.2 % ధృవప్రాంతాలలో మంచురూపంలో ఘనీభవించి వుంటే, మరో 22.6 % నీరు భూగర్భంలో వుంది. మిగతా నీరు సరస్సులు, నదులు, వాతావరణం, గాలిలోని తేమ, భూమిలోని చెమ్మ, చెట్టు చేమలలో వుంటుంది. ఇంతేకాదు, సరస్సులు, నదులు, భూగర్భ జలాలలో కూడా మానవ వినియోగానికి, ఇతర అవసరాలకు చక్కగా ఉపయోగపడగలిగిన నీరు, చాలా కొద్ది పరిమాణం మాత్రమే.ప్రపంచం మొత్తంలో లభ్యమయ్యే, పరిశుభ్రమైన నీటిలో, 1 % కంటెకూడా తక్కువ పరిమాణంలో, ( లేదా, భూమిపై లభించే మొత్తంనీటిలో దాదాపు 0.007 % మాత్రమే) నీరు మానవ వినియోగానికి నేరుగా ఉపయోగపడుతుంది. ప్రతిరోజూ , మనకు కనీసం 30-50 లీటర్ల పరిశుభ్రమైన, సురక్షితమైన నీరు అవసరం. కాని, ఇప్పటికీ, 88.4 కోట్ల మంది( 884 మిలియన్ల మంది) ప్రజలకు సురక్షితమైన నీరు అందుబాటులో లేదు.ప్రపంచవ్యాప్తంగా, ప్రతిఏటా , 1,500 ఘన కిలోమీటర్ల పరిమాణంలో, వ్యర్థమైన నీరు వస్తుంటుంది. వ్యర్థ పదార్థాలను, వ్యర్థమైన నీటిని పునర్వినియోగ ప్రక్రియ ద్వారా, ఇంధనోత్పత్తికి, వ్యవసాయ అవసరాలకు వినియోగించవచ్చు. కాని, సాధారణంగా , అలా జరగడం లేదు. అభివృద్ధిచెందుతున్న దేశాలలో, తగిన నిబంధనలు, వనరులు లేనికారణంగా, 80 శాతం వ్యర్థాలను పునర్వినియోగ ప్రక్రియకు మళ్ళించకుండానే పారవేస్తున్నారు. పెరుగుతున్న జనాభా, పారిశ్రామిక ప్రగతికూడా, కొత్తరకాల కాలుష్యానికి మూలమవుతున్నాయి. ఇదే దామాషాలో, పరిశుభ్రమైన నీటి అవసరం పెరుగుతున్నది. ఈ కారణంగా, ఇటు వర్తమానంలోను, అటు భవిష్యత్తులోను మానవ ఆరోగ్యానికి , పర్యావరణ స్వచ్ఛతకు ముప్పు పొంచివుండగా ; తాగడానికి ఉపయోగపడే పరిశుభ్రమైన నీటికి, వ్యవసాయ అవసరాలకు కావలసిన నీటికి తీవ్రమైన కొరత ఏర్పడుతున్నది. అయినప్పటికి, నీటి కాలుష్యం 'అత్యవసరంగా దృష్టిసారించవలసిన అంశం' అనే ప్రస్తావన, అరుదుగా కాని రావడంలేదు.నీళ్లు-నిజాలువేసవి వస్తోందంటేనే భయమేస్తోంది. నీటి కొరత దడ పుట్టిస్తుంది. బిందెలతో బారులు తీరే జనాలు కనిపిస్తారు. మరి నీటి సమస్య అంత విస్తృతమైనది. నీరు లభించని ప్రాంతాలలో ఎదురయ్యే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. నేల తల్లి నెర్రెలిచ్చి నీటిచుక్కకోసం ఆబగా ఎదురుచూస్తుంటే ఇక మానవమాత్రులెంత! గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచిపోవాల్సిన పరిస్థితి. పరిశుభ్రమైన నీళ్లు దొరక్క కుంటల్లో, గుంటల్లో అడుగుబొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితి. ఇలాంటి కఠోర వాస్తవాలు కొన్ని...ప్రపంచంలో 80 దేశాలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి. భూమండలంమీద లభించే నీటిలో ఉప్పు సుమద్రాల వాటా 97 శాతం. మిగిలిన దానిలో 69 శాతం హిమపాతం, మంచుగడ్డలే. భూమి మీద లభించే నీటిలో 0.008 శాతం మాత్రమే స్వచ్ఛమైన నీరు.క్రీశ 2025 నాటికి 48 దేశాల్లో తీవ్రమైన నీటికొరత వస్తుందని చికాగోలోని జాన్ హాప్కిన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ హెచ్చరించింది. 3.575 మిలియన్ల మంది ప్రతి సంవత్సరం నీటికి సంబంధించిన వ్యాధులతో మరణిస్తున్నారు. నీటిమూలంగా సంభవించిన 43 శాతం మరణాలకు అతిసారవ్యాధే కారణం. పైన పేర్కొన్న మరణాలలో 84 శాతంమంది 14 ఏళ్ల లోపువారే. 98 శాతం మరణాలు అభివృద్ధి చెందుతున్న దేశాలలోనే సంభవిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆసుపత్రులలో చికిత్సపొందుతున్న రోగులలో సగం మంది నీటి సంబంధ వ్యాధులతో బాధపడుతున్నవారే. భూమిమీదున్న నీటిలో ఒక్క శాతానికంటే తక్కువ మొత్తం నీళ్లు మాత్రమే మానవాళి వెనువెంటనే వాడుకునేలా వున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని మురికివాడల్లో నివసించే ఒక వ్యక్తి రోజుమొత్తంమీద ఉపయోగించే నీరు ఒక అమెరికన్ స్నానానికి వాడే నీటితో సమానం. లీటరు నీటికి మురికివాడల్లో నివసించే పేదలు, అదే నగంలోని ధనికులకంటే 5-10 రెట్లు అధికధర చెల్లిస్తున్నారు. ఆహారం లేకుండా మనిషి కొన్ని వారాలపాటు వుండగలడు. కానీ నీరు లేకుండా కొద్దిరోజులు మాత్రమే వుండగలడు. ప్రతి 15 సెకన్లకు ఒక చిన్నారి నీటి సంబంధ వ్యాధితో చనిపోతోంది. లక్షలాది మంది మహిళలు, పిల్లలు రోజుమొత్తం మీద అనేక గంటల సమయాన్ని సుదూర ప్రాంతాలనుంచి నీళ్లు తేవడం కోసం వెచ్చిస్తారు. నీటి కోసం ఒక రోజును ఎందుకు కేటాయించారు? నీరు లేని భూమిని ఒకసారి ఊహించుకోండి. పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహా సముద్రాలు ఏమీ ఉండవు. ఇవేవీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. అంతటి అమూల్యమైన నీటి విలువను తెలుసుకోడానికి, దానిని వృథా చేయకుండా అవగాహన కల్పించడానికి ఈ రోజును కేటాయించారు. ఐక్య రాజ్య సమితి 1993 నుంచి ప్రతి ఏడాది మార్చి 22ను అంతర్జాతీయ జలదినోత్సవంగా గుర్తించాలని నిర్ణయించింది. మన భూమ్మీద నీటి గురించి కొన్ని నిజాలు తెలుసుకుంటే అదెంత విలువైనదో అర్థం అవుతుంది. భూమి ఏర్పడినప్పుడు ఎంత నీరు ఉందో ఇప్పుడూ అంతే ఉంది. పెరగడం కానీ తరగడం కానీ కాలేదు. కానీ ఆ నీటిని వాడుకునేవారి జనాభా మాత్రం విపరీతంగా పెరిగిపోయింది. అందుకే ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది నీటి కోసం కటకటలాడుతున్నారు. భూమ్మీద ఉన్న నీరు ఎండకు ఆవిరవుతూ, మేఘాలుగా మారుతూ, వర్షంగా కురుస్తూ, భూమిలో ఇంకుతూ, సముద్రంలో కలుస్తూ వేర్వేరు రూపాల్లోకి మారుతూ ఉంటుంది. అంటే ఒకప్పుడు డైనోసార్లు ఎంగిలి చేసిన నీటినే ఇప్పుడు మనం కూడా తాగుతున్నామన్నమాట. భూమ్మీద మూడొంతులు నీరే ఉంది. కానీ అందులో 97 శాతం ఉప్పునీరే. కేవలం 3 శాతమే మంచి నీరు. ఇందులో కూడా 2 శాతం మంచురూపంలో ఉంది. మిగతా ఒక శాతం నీరులో 0.59 శాతం భూగర్భంలో ఉంటే, మిగతాది నదులు, సరస్సుల్లో ప్రవహిస్తోంది. ఉన్న మంచి నీటిని మనం పొదుపుగా వాడకపోగా కలుషితం కూడా చేస్తున్నాం. ప్రపంచంలో 500కు పైగా మంచినీటి నదులు కలుషితమైపోయాయి. ప్రపంచంలో భారీ యుద్ధాల్లో చనిపోయిన వారి కన్నా, కలుషిత నీటి వల్ల మరణించిన వారే ఎక్కువ. ఏడాదికి 40 లక్షల మంది కలుషిత నీరు తాగి చనిపోతున్నారు. అమెరికాలో ఒక వ్యక్తి తన అవసరాలకి రోజుకి 500 లీటర్ల నీటిని ఉపయోగిస్తుంటే, ఆఫ్రికాలోని గాంబియా దేశంలో ఒక వ్యక్తి రోజుకి కేవలం 4.5 లీటర్ల నీటిని మాత్రమే వినియోగిస్తున్నాడు. గాంబియాలాంటి చాలా దేశాల్లో తాగేందుకు కూడా నీరు దొరకడం లేదు. మనమేం చేయాలి? ఎక్కడైనా కొళాయిల్లోంచి నీరు వృథాగా పోతున్నట్టు కనిపిస్తే వెంటనే కట్టేయండి. షవర్‌తో స్నానం చేయడం మానేసి, బకెట్ నీళ్లతో చేయండి. దీని వల్ల రోజులో 150 లీటర్ల నీటిని కాపాడవచ్చు. ×పళ్లు తోముకున్నంత సేపూ సింక్‌లోని కొళాయిని వదిలి ఉంచకండి. ఇలా చేయడం వల్ల నెలకి 200 లీటర్ల నీరు వృథా అవుతుంది. టాయిలెట్ ఫ్లష్‌లో సుమారు 8 లీటర్ల నీరు పడుతుంది. లీటర్ నీరు పట్టే రెండు బాటిళ్లు తీసుకుని దానిలో ఇసుక లేదా చిన్న చిన్న రాళ్లు నింపి, టాయ్‌లెట్ ఫ్లష్‌లో పెట్టేయండి. దీనివల్ల ఒకసారి వాడే నీటిలో రెండు లీటర్ల నీళ్ల ఆదా అవుతాయి. అక్వేరియంలోని నీళ్లు పారేయకుండా మొక్కలకి పోయండి. కొళాయిలకి లీకేజీలు ఉంటే దానిని అరికట్టండి. దీనివల్ల నెలలో 300 గ్యాలన్ల నీరు ఆదా అవుతాయి. స్కూల్లో, మీ ఇంటి చుట్టుపక్కల మొక్కలు పెంచండిమీకు తెలుసా? ఒక కిలో బియ్యాన్ని పండించడానికి 5000 లీటర్ల నీరు అవసరమవుతుంది. ఒక వార్తాపత్రికలో వాడే కాగితం తయారీకి 300 లీటర్ల నీరు ఖర్చవుతుంది.

## టీడీపీలో కష్టపడిన వారికి సీట్లు ఇవ్వలేకపోయాం.. మనసులో మాట బయటపెట్టిన చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ లో వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ఎన్డీయే పార్టీలు ముందుకెళ్తున్నాయి.తెలుగుదేశం-జనసేన-బీజేపీలు ఇప్పటికే సీట్ల కేటాయింపు,అభ్యర్థుల ఎంపిక దాదాపు చివరి దశకు చేరుకుంది.

తెలుగుదేశం పార్టీకి కేటాయించిన 144 అసెంబ్లీ స్థానాల్లో ఇప్పటికే 139 మంది అభ్యర్థులను ఆ పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. ఇక పార్లమెంట్ సీట్లలో కూడా మొత్తం 17 స్థానాలకు గాను 13 మంది అభ్యర్థుల ఎంపిక కూడా పూర్తయింది..ఇక జనసేనలో మొత్తం 21 అసెంబ్లీ స్థానాలకు గాను 16 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన పూర్తయింది. రెండు పార్లమెంట్ స్థానాలపైనా స్పష్టత వచ్చింది. బీజేపీ మాత్రం ఇంకా అభ్యర్థుల ప్రకటన చేయలేదు. అయితే మూడు పార్టీలు కలిసి ఎన్నికల్లో ఎలా వెళ్లాలనే దానిపై దృష్టి పెట్టాయి. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఎన్నికల నియమావళి అమలు, నామినేషన్ల సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు వర్క్ షాప్ నిర్వహించారు.

ఈ వర్క్ షాప్ లో ఇప్పటి వరకూ ప్రకటించిన స్థానాల అభ్యర్థులతో పాటు మిగిలిన స్థానాల ఇంచార్జిలు,ఆయా నియోజకవర్గాల పరిశీలకులు హాజరయ్యారు..టీడీపీ నుంచి ఆ పార్టీ అధినేత చంద్రబాబు వర్క్ షాప్ లో పాల్గొని అభ్యర్థులకు దిశానిర్దేశం చేసారు%ా%జనసేన నుంచి నాదెండ్ల మనోహర్ తో పాటు కందుల దుర్గేష్ హాజరయ్యారు..బీజేపీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ శ్రీపాద సత్యనారాయణ,పాతూరి నాగభూషణం హాజరయ్యారు..క్షేత్ర స్థాయిలో మూడు పార్టీలు కలిసి సమన్వయం చేసుకోవడంతో పాటు ఎక్కడా విబేధాలు లేకుండా చూసుకోవాలని అభ్యర్థులకు చంద్రబాబు దిశానిర్దేశం చేసారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కు కేంద్రంలో 400 సీట్లు,ఏపీలో 160 అసెంబ్లీ స్థానాలు,25 లోక్ సభ స్థానాలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రబాబు తెలిపారు.

**టీడీపీలో కష్టపడిన వారికి సీట్లు ఇవ్వలేకపోయాం: చంద్రబాబు**

తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు వర్క్ షాప్‌లో పొత్తుల అంశంపై పార్టీ నేతలకు స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు చంద్రబాబు. పొత్తులు ఎందుకు పెట్టుకోవాల్సి వచ్చిందనే దానిపై అభ్యర్థులకు వివరించారు. గతంలోనూ అనేకసార్లు పొత్తులు పెట్టుకున్నామన్న చంద్రబాబు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అయితే ఈసారి జనసేన, బీజేపీతో పొత్తులో భాగంగా పార్టీ కోసం కష్టపడిన వారికి సీట్లు ఇవ్వలేకపోయామని చెప్పారు. టీడీపీ వదులుకున్న 31 స్థానాల్లో అభ్యర్థులు పార్టీ కోసం కష్టపడిన వారేనని, అలాగే జనసేనలో గత ఎన్నికల్లో పోటీ చేసిన వారికి కూడా ఈసారి సీట్లు ఇవ్వలేని పరిస్థితి వచ్చిందని చెప్పారు.

ఆలపాటి రాజా,పీలా గోవింద్, బూరుగుపల్లి శేషారావు,దేవినేని ఉమా లాంటి నేతలకు కూడా టిక్కెట్లు ఇవ్వలేకపోయానన్నారు..అయితే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఖచ్చితంగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని బాబు మరోసారి స్పష్టం చేసారు. భేషజాలు పక్కన పెట్టి గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని సూచించారు. ప్రజలు గెలవాలంటే దేశంలో, రాష్ట్రంలో ఎన్డీయే గెలవాలని అన్నారు. ఈసారి ప్రతి అభ్యర్థి చాలా అప్రమత్తంగా ఉండాలని, అభ్యర్థుల ఎంపిక కోసం నాలుగైదు సార్లు సర్వేలు చేసి ఎంపిక చేసానని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఈసారి కడపలో కూడా గెలుస్తామని నేతలకు తెలిపారు.

ఇక రాష్ట్రంలో ఎన్డీయే కూటమికి 160 అసెంబ్లీ స్థానాలు లక్ష్యంగా పనిచేయాలని సూచించారు వచ్చే 25 రోజుల పాటు అభ్యర్థుల పనితీరుపై విశ్లేషణ చేస్తామన్నారు. పనితీరు బాగోలేని వారికి పార్టీ కార్యాలయం నుంచి మళ్లీ ఫోన్‌లు వస్తాయని సున్నితంగా హెచ్చరించారు. తాను కూడా 160 నియోజకవర్గాల్లో పర్యటిస్తానని బాబు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు వెళ్లాలని. ప్రతి ఇంటిని మూడు సార్లు టచ్ చేయాలని సూచించారు.

ఇక నామినేషన్ల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎన్నికల కోడ్ పై టీడీపీ ఎలక్షన్ టీం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభ్యర్థులకు వివరించింది.

## లోక్ సభ ఎన్నికల బరిలో రామ్ చరణ్ హీరోయిన్!

న్యూఢిల్లీ: లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అన్ని రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఈక్రమంలో పలు పార్టీలు సినీ తారలను ఎన్నికల బరిలో దింపుతున్నాయి. ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ తరుపున పలువురు నటీనటులు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తాజాగా ఓ యంగ్ హీరోయిన్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఆ హీరోయిన్ ఎవరో కాదు.. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తొలి హీరోయిన్ నేహా శర్మ. త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఈ బ్యూటీ రెడీ అవుతున్నట్లు సమాచారం. నేహా శర్మ.. కాంగ్రెస్ ఎమ్మెల్యే అజిత్ శర్మ కూతురు. ఎన్నికల సమయంలో తన తండ్రి కోసం నేహా గతంలో ప్రచారం కూడా చేసింది. ప్రస్తుతం బీహార్ లో పార్లమెంట్ ఎన్నికల జరుగనున్న క్రమంలో మహాకూటమిలో సీట్ల సర్దుబాటు ఇంకా కొనసాగుతోంది. ఈక్రమంలో అజిత్ శర్మ..తన కూతురు రాజకీయ ఎంట్రీ కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఎండాకాలం.. ప్రయాణికులకు నిలువ నీడేది?



నిత్యం వివిధ పనులపై బస్సుల్లో ప్రయాణాలు సాగించే ప్రజలకు నిలువ నీడ కరువైంది. బస్సుల కోసం వేచి చూడాలనంటే బస్ స్టాండ్‌లు కరువు. దీంతో చెట్లు, హోటల్లే దిక్కవుతున్నాయి. జిల్లాలో మూడు నాలుగు మండలాల్లో తప్ప ఆర్టీసీ బస్టాండ్‌లు ఎక్కడా లేవు. కొన్ని మండలాల్లో చెట్లు, కిరాణ షాపులు, దుకాణాలు, హోటళ్లు, రోడ్లపైనే వేచి చూడాల్సిన దయనీయ పరిస్థితి ఉంది. ఎండాకాలం ఎండల తీవ్రత అధికమవుతున్న పరిస్థితుల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు ఉన్న బస్టాండ్‌లలో కనీస సౌకర్యాలైన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక పోవడంతో ఒకటికి రెంటికి ఊపిరి బిగపట్టి ఉండాల్సిన పరిస్థితి. జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, కౌటాల, వాంకిడిలలో బస్టాండులు తిర్యాణి, పెంచికలపేటలలో బస్ షెల్టర్‌లు తప్ప మర్కెడ ప్రయాణికులు నిలచునేందుకు నిలువ నీడలేదు. వాంకిడి బస్టాండ్ ఉన్నా నిరుపయోగంగా ఉంది. కెరమెరి, సిర్పూర్(యు), జైనూర్, దహెగాం, సిర్పూర్(టి), బెజ్జూరు, చింతలమానేపల్లి మండలాల్లో బస్టాండ్‌లు లేకపోవడంతో వేసవికాలంలో వేడిమి, వర్షాకాలంలో వర్షానికి, శీతకాలంలో చలికి ప్రయాణికులు తట్టుకోలేకపోతున్నారు. అందుబాటులో మంచినీటి సౌకర్యం, మూత్రశాలలు, మరుగుదొడ్ల వసతి కల్పించకపోవడంతో ప్రయాణికులు తీవ్రఅవస్థలు ఎదుర్కొంటున్నారు. వాంకిడి మండల కేంద్రంలో బస్టాండ్ ఉన్నప్పటికీ అది కొంతకాలంగా నిరుపయోగంగానే ఉంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చి వెళ్లే వారు దుకాణాల దగ్గర, హోటళ్ల వద్ద బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఈ సమయంలో మూత్రం వచ్చినా.. బహిర్భూమికి వెళ్లాలన్న ఇబ్బంది. జైనూర్ మండలంలో 31వేల వరకు జనాభా ఉంది. ఇక్కడ అధిక శాతం గిరిజనులే. వీరు వివిధ గ్రామాల నుంచి పనుల నిమిత్తం మండల కేంద్రానికి ప్రతిరోజూ వస్తుంటారు.

## వైద్య, ఆరోగ్యశాఖలో మళ్లీ డిప్యూటేషన్ల అక్రమాలు అన్నిటినీ రద్దు చేస్తూ గత నెల ప్రభుత్వం ఉత్తర్వులు




**వరంగల్ :** వైద్య, ఆరోగ్యశాఖలో డిప్యూటేషన్ల అక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వం అత్యవసరం పేరిట కల్పించిన డిప్యూటేషన్ల అవకాశాన్ని కొంతమంది డీఎం హెచ్‌వోలు దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు విని పిస్తున్నాయి. గత ఫిబ్రవరి 7వ తేదీన వైద్య, ఆరోగ్యశా ఖలో అన్ని రకాల డిప్యూటేషన్లను, వర్క్ ఆర్డర్లను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఇతర జిల్లాలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న వైద్య ఉద్యోగులు తమ పాత జిల్లాలోని వారి సొంత డిపార్ట్‌మెంట్‌లలోకి తిరిగి వెళ్లారు. దీంతో ఉమ్మడి జిల్లాలో సమారు 200 మందికి పైగా డిప్యూటేషన్లు రద్దయ్యాయి. అయితే ప్ర భుత్వం ఇచ్చిన ఆర్డర్‌లో ఉన్న చిన్న పాయింటే అక్రమ డిప్యూటేషన్లకు వరంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అత్యవరసమైతే కలెక్టర్ల అనుమతి తో జిల్లాస్థాయిలో డిప్యూటేషన్లు ఇచ్చే అధికారం డీఎం హెచ్‌వోలకు ప్రభుత్వం కల్పించింది. దీంతో ఎడాపెడాగా జిల్లా స్థాయిలో డిప్యూటేషన్లకు అధికారులు శ్రీకారం చుట్టుతున్నారు. ఇదే అదనుగా దళారులు పోస్టుకో రేటు పెట్టి పైరవీలు మొదలు పెట్టడం వైద్యశాఖలో కలకలం రేపుతోంది. పైరవీలతో తమకు అనుకూల ప్రదేశాల్లో ఏళ్ల తరబ డి పనిచేస్తున్న ఉద్యోగులను తమ సొంత ప్రాంతానికి పంపించాలనే లక్ష్యంతో ఫిబ్రవరి 7వ తేదీన డిప్యూటేష న్లను రద్దు చేస్తూ వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఉమ్మడి వరం గల్ జిల్లాలో సుమారు 200మందికి పైగా ఉద్యోగులు, సి బ్బంది వివిధ ప్రాంతాల నుంచి తిరిగి సొంత శాఖలకు చేరుకున్నారు. ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్ జిల్లాల నుంచి అధికసంఖ్యలో వైద్య ఉద్యో గులు వరంగల్, హనుమకొండ జిల్లాలకు డిప్యూటేషన్లపై వచ్చారు. సొంత జిల్లాలకు వెళ్లకుండా వరంగల్, హను మకొండ జిల్లాల్లో మకాం వేశారు. దీంతో వేతనాలు అక్కడ, ఉద్యోగం ఇక్కడ అనే చందంగా మారింది. అయితే ప్రభుత్వం డిప్యూటేషన్లతోపాటు వర్క్ ఆర్డర్ విధానాన్ని కూడా రద్దు చేయటంతో అన్ని జిల్లాల్లో వైద్య కార్యాల యాలు, అస్పత్రులు ఉద్యోగులతో కళకళలాడాయి. ప్రభుత్వం డిప్యూటేషన్లను రద్దు చేస్తూ ఇచ్చిన ఉత్త ర్వుల్లో ఒక చిన్న పాయింట్.. అక్రమ డిప్యూటేషన్లకు అ డ్డదారిగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి. కలెక్టర్ల అనుమతితో అత్యవసరమైతే జిల్లాస్థాయిలో డిప్యూటేషన్లు ఇచ్చే అధికారాన్ని డీఎంహెచ్‌వోలకు అప్ప గించారు. దీంతో డిప్యూటేషన్ల దందా మళ్లీ మొదలైంది. ఒక్క హనుమకొండ జిల్లాలోనే 40మంది వైద్య ఉద్యో గులు, సిబ్బందిని జిల్లా స్థాయిలో అత్యవసరం పేరిట బదిలీలు చేపట్టారు. పీహెచ్‌సీల్లో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు, నర్సింగ్ అధికారులు, సీహెచ్‌వోలు, ఎంపీహెచ్‌ఈవోలు, ఎంపీహెచ్‌ఎసలు, ఎంపీహెచ్‌ఏలు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎల్‌డీ కంప్యూటర్, ఆఫీస్ సబార్డినేట్, రెండో ఏఎన్‌ఎంలు, థియేటర్ అసిస్టెంట్, పంపు మెకానిక్ వరకు డిప్యూటేషన్లపై బదిలీ చేశారు. పెద్దమొత్తంలో హనుమకొండ జిల్లాలో వైద్య సిబ్బందికి డిప్యూటేషన్ ఇవ్వటం వైద్యశాఖలో నూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అలాగే వరంగల్ జిల్లాలోనూ భారీగానే డి ప్యూటేషన్లు ఇచ్చేశారు. 28మందికి పైగా జిల్లా స్థాయిలో బదిలీలు చేపట్టారు. డీఎంహెచ్‌వో కా ర్యాలయంలోనే 8మంది వరకు డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారు.

# రాజ్యాంగానికి అతీతంగా వ్యవహరిస్తున్నారు...



**న్యూఢిల్లీ :** తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి రాజ్యాంగానికి అతీతుడిగా వ్యవహరిస్తున్నారని సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన చర్యలని తీవ్రంగా తప్పుపట్టింది. మాజీ మంత్రి పొన్ముడిని తిరిగి మంత్రివర్గంలో తీసుకునే అంశంపై 24 గంటల్లోగా నిర్ణయం తీసుకోవాలని లేకుంటే తాము జోక్యం చేసుకోవాల్సివుంటుందని హెచ్చరించింది. గవర్నర్ ఆర్ఎన్ రవికి వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఆదాయానికి మించిన ఆస్థుల కేసులో మాజీ మంత్రి పొన్ముడి, ఆయన భార్య విశాలాక్షికి మద్రాసు హైకోర్టు గతంలో జైలు శిక్ష విధించింది. దీంతో ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఆయన శాసనసభ్యత్వంపై అనర్హత వేటు పడింది. దీంతో ఆయన్ను మంత్రి వర్గం నుంచి తప్పించారు. తాజాగా హైకోర్టును తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. దీంతో పొన్ముడి ఎమ్మెల్యేగా కొనసాగుతారని తమిళనాడు స్పీకర్ ఇటీవల ప్రకటించారు. పొన్ముడి చేత మళ్లీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించాలని ముఖ్యమంత్రి స్టాలిన్ రాష్ట్ర గవర్నర్‌కు సిఫార్సు చేశారు. ఇందుకు గవర్నర్ ఆర్ఎన్ రవి నిరాకరించారు. సుప్రీంకోర్టు తీర్పుకే సొంత భాష్యం చెప్పారు. జైలు శిక్షపై స్టే మాత్రమే వచ్చిందని, ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోవడం రాజ్యాంగ నైతికతకు విరుద్ధమని పేర్కొన్నారు. దీంతో స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 'గవర్నర్ వ్యవహార శైలి చాలా ఆందోళనకరంగా ఉంది. ఆయన చర్యలు సుప్రీంకోర్టును ధిక్కరించేలా ఉన్నాయి. ఇలా చేయడం తగదు. శిక్షపై మేం స్టే ఇచ్చామంటే.. అది నిలిచిపోయినట్లే. ఒక వ్యక్తి/మంత్రిపై మనకు విభిన్న అభిప్రాయాలు ఉండొచ్చు. కానీ, పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాల్సిందే. 24 గంటల్లోగా ఈ అంశాన్ని గవర్నర్ తేల్చాలి' అని అల్టిమేటమ్ ఇచ్చింది. లేదంటే మేమే ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుందని సిజెఐ నేతృత్వంలో ధర్మాసనం హెచ్చరించింది.

## 39 మందితో సిపిఎం తొలి జాబితా



**న్యూఢిల్లీ :** సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) గురువారం విడుదల చేసింది. రాష్ట్రాల వారీగా తొలి దశలో పోటీ చేసే స్థానాలను, అభ్యర్థుల వివరాలను వెల్లడించింది. తొలి జాబితాలో 39 మంది అభ్యర్థులను ప్రకటించారు. వామపక్షాలు అధికారంలో ఉన్న కేరళలో 15 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, పశ్చిమ బెంగాల్‌లో 13 స్థానాలకు, తమిళనాడు 2 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. అలాగే ఢిల్లీలో అన్నదాతల పోరాటాలకు కేంద్ర బిందువులుగా నిలిచిన పంజాబ్‌లో జలంధర్ (ఎస్‌సి) నుంచి, రాజస్థాన్‌లోని సికార్ నుంచి సిపిఎం అభ్యర్థులను బరిలో నిలిపింది. జలంధర్ నుంచి పురుషోత్తం లాల్ బిల్గా పోటీ చేస్తుండగా, సికార్ నుంచి అమ్రారామ్ పోటీ చేయనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో తొలి జాబితాలో తెలంగాణలోని భువనగిరి స్థానం నుంచి మహ్మద్ జహంగీర్‌ను ప్రకటించారు. కోవిడ్ విపత్తులో వైద్య శాఖ మంత్రిగా విశేష సేవలందించి అంతర్జాతీయ సమాజ మన్ననలు పొందిన కెకె శైలజ టీచర్, ఆర్థిక వేత్త టిఎం థామస్ ఐజాక్, వ్యవసాయోద్యమ నాయకులు ఎ విజయరాఘవన్, ప్రముఖ పార్లమెంటేరియన్ ఎలమరం కరీం సహా జాతీయ స్థాయి కార్మిక, కర్షకోద్యమ నాయకులను సిపిఎం బరిలో నిలిపింది. తొలి జాబితాలో యువతకు కూడా ప్రాతినిధ్యం కల్పించారు. పశ్చిమ బెంగాల్‌లోని శ్రీరామ్‌పూర్ నుంచి విద్యార్థి ఉద్యమ నేత దిప్సితా ధర్‌ను బరిలో నిలిపారు.

## చంద్రుడి చీకటి భాగం వైపునకు చైనా ఉపగ్రహం



**బీజింగ్ :** చంద్రుడిలోని చీకటి భాగంలోకి చైనా ఉపగ్రహాన్ని ప్రయోగించింది. లాంగ్ మార్చ్ 8 రాకెట్‌పై క్యూకియావ్-2 అనే 1.2 టన్నుల శాటిలైట్‌ను హైనాన్ ప్రావిన్స్ నుంచి బుధవారం ఉదయం చైనా ప్రయోగించింది. సాధారణంగా చంద్రుడిపై మనకు కనిపించే భాగం నుంచి భూమిపైకి సమాచారం పంపడం సులువు. కానీ, అవతలి భాగం నుంచి కమ్యూనికేషన్లను నెలకొల్పడం అసాధ్యం. తాజాగా చైనా ప్రయోగించిన క్యూకియావ్-2 చంద్రుడి చుట్టూ తిరుగుతూ మేలో చైనా ప్రయోగించనున్న ఛాంగి-6 మిషన్ నుంచి సంకేతాలను భూమిపైకి ప్రసారం చేయాల్సి ఉంటుంది. చాంగి ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి ఆవలివైపు ఉన్న మట్టి ఇతర ఖనిజాలను చైనా సేకరించనుంది. 2026లో ప్రయోగించాలనే లక్ష్యంతో పెట్టుకొన్న చాంగి-7, 2028లోని చాంగి-8కు కూడా ఈ ఉపగ్రహం సహకరించనుంది. అంతేకాదు.. చంద్రుడిపైకి తలపెట్టిన మానవ యాత్రలకు, ఇతర గ్రహాలపై కార్యకలాపాల నిర్వహణలోనూ కమ్యూనికేషన్స్‌ను చైనా దీని నుంచే జరపనుంది. క్యూకియావ్ జీవిత కాలం 8 సంవత్సరాలు. కాగా, తాజా ప్రయోగంలోనే టియాండు-1,2 అనే మినీ ఉపగ్రహాలను కూడా పంపింది. ఇవి కమ్యూనికేషన్ నెట్‌వర్క్ సమూహాన్ని ఏర్పాటు సాధ్యాసాధ్యాలను వీటి ద్వారా పరీక్షించనుంది. చంద్రుడి దక్షిణ ధ్రువంలో నిర్మించ తలపెట్టిన పరిశోధనశాలకు ఇవి నేవిగేషన్, రిమోట్‌సెన్సింగ్, కమ్యూనికేషన్ సేవలు అందిస్తాయి. 2026లో ప్రయోగించాలనే లక్ష్యంతో పెట్టుకొన్న చాంగి-7, 2028లోని చాంగి-8కు కూడా ఈ ఉపగ్రహం సహకరించనుంది.

## ఎట్టకేలకు నంబర్లతో ఇసికి బాండ్ల వివరాలు.....!




**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను యూనిక్ నంబర్లుతో సహా భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బిఐ) గురువారం కేంద్ర ఎన్నికల సంఘానికి (సిఇసి)కి అందజేసింది. అయితే కంపెనీల ఖాతాల వివరాలను, నో యువర్ కస్టమర్ (కెవైసి) వివరాలను సైబర్ భద్రత రీత్యా ఇవ్వలేమని తెలిపింది. ఈ మేరకు ఎస్‌బిఐ ఛైర్మన్ దినేశ్ కుమార్ ఖారా సుప్రీంకోర్టులో కంప్లీయన్స్ అఫిడవిట్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు నిర్దేశానుసారం 'పూర్తి వివరాలు అందజేశా'మని ఆయన తెలిపారు. బాండ్లను ఎవరు కొనుగోలు చేశారు, వాటిని ఏయే పార్టీలు నగదుగా మార్చుకున్నాయి వంటి ముఖ్యమైన వివరాలను సరిపోల్చడానికి యూనిక్ నెంబర్లు ఉపకరిస్తాయి. ఎస్‌బిఐ అందించిన వివరాల్లో కొనుగోలుదారుని పేరు, బాండ్ సీరియల్ నెంబరు, యూఆర్ఎన్ నెంబరు, జర్నల్ తేదీ, కొనుగోలు చేసిన తేదీ, ఎక్స్‌పయిరీ తేదీ, బాండ్ విలువ, బాండును జారీ చేసిన బ్రాంచ్ కోడ్, ఇష్యూ టెల్లర్, స్టేటస్‌కు సంబంధించిన సమాచారముంది. బాండును నగదుగా మార్చుకున్న రాజకీయ పార్టీల వివరాలను కూడా అందులో పొందుపరిచారు. బాండ్ సీరియల్ నెంబరు, నగదుగా మార్చుకున్న తేదీ, రాజకీయ పార్టీ పేరు, అకౌంట్ నెంబరులో చివరి నాలుగు అంకెలు, బాండ్ నెంబరు, దాని విలువ, చెల్లించిన బ్రాంచ్ కోడ్, పే టెల్లర్ సమాచారం అందులో ఉంది. రాజకీయ పార్టీల బ్యాంక్ ఖాతా పూర్తి నెంబరును, కెవైసి వివరాలను బహిర్గతం చేయడం లేదని, ఖాతాల భద్రత దృష్ట్యా వీటిని అందించడం లేదని సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో ఎస్‌బిఐ ఛైర్మన్ తెలియజేశారు. అదేవిధంగా కొనుగోలుదారుల కెవైసి వివరాలను కూడా బయటపెట్టడం లేదు. అయితే రాజకీయ పార్టీల గుర్తింపునకు ఈ వివరాలు అవసరం లేదని ఆయన తెలియజేశారు. 'ఎస్‌బిఐ ఇప్పుడు అన్ని వివరాలూ వెల్లడించింది. బ్యాంక్ ఖాతాల పూర్తి నెంబర్లు, కెవైసి వివరాలు మినహా ఏ సమాచారాన్నీ దాచలేదు' అని ఆయన అందులో తెలియజేశారు. పూర్తి వివరాలు వెల్లడించడంలో దాటవేత వైఖరిని అవలంబిస్తూ వచ్చిన ఎస్‌బిఐపై ఇటీవల సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం, ఈ నెల 21లోగా పూర్తి వివరాలు అందజేయాల్సిందేనంటూ ఎస్‌బిఐని ఆదేశించిన నేపథ్యంలో ఎస్‌బిఐ ఈ వివరాలు సిఇసికి సమర్పించాల్సివచ్చింది.

## 57 మందితో కాంగ్రెస్ మూడో జాబితా



**న్యూఢిల్లీ:** త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికలకు 57 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ పార్టీ గురువారం మూడో జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో తెలంగాణలో ఐదు నియోజకవర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి గడ్డం వంశీకృష్ణ, మల్కాజిగిరి నుంచి సునీతా మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, చేవెళ్ల నుంచి రంజిత్ రెడ్డి, నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవిని బరిలోకి నింపింది. గురువారం జాబితాలో అరుణాచల్ ప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిలోని కొన్ని నియోజకవర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. పశ్చిమ బెంగాల్‌లోని బహరాంపుర్ నియోజకవర్గం నుంచి అధీర్ రంజన్ చౌదరీ బరిలో దిగనున్నారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అల్లుడు రాధాకృష్ణ కర్ణాటకలోని గుల్బర్గా నుంచి, కేంద్ర మాజీ మంత్రి సుశీల్ కుమార్ షిండే కుమార్తె ప్రణితి షిండే మహారాష్ట్రలోని సోలాపుర్ నుంచి పోటీ చేయనున్నారు. గురువారం జాబితాతో కలిసి కాంగ్రెస్ ఇప్పటివరకు మొత్తం 139 మంది అభ్యర్థులను ప్రకటించింది.

## భూటాన్‌లో ప్రధాని మోడి పర్యటన....



**భూటాన్ :** భారత ప్రధాని నరేంద్ర మోడి ఒక రోజు ఆలస్యంగా భూటాన్ పర్యటనను ప్రారంభించారు. శుక్రవారం ఉదయం ఆయన థింపునకు బయలుదేరారు. నిజానికి నిన్ననే ప్రారంభం కావల్సిన పర్యటన అనివార్య కారణాలతో ఒక రోజు ఆలస్యమైంది. తాజా పర్యటనలో భాగంగా భూటాన్ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'డ్రూక్ గ్యాల్పో'ను ప్రధాని మోడికి అందజేయనున్నారు. ఈ అవార్డును మోడికి 2021లో ప్రకటించారు. ఆ తర్వాత ప్రధానికి అక్కడకు వెళ్లే అవకాశం రాలేదు. ఇప్పుడు దానిని స్వయంగా భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యేల్ వాంగ్‌చుక్ చేతుల మీదుగా ప్రధాని అందుకోనున్నారు. ఇరు దేశాల సంబంధాలను బలోపేతం చేసినందుకు, కోవిడ్ సమయంలో తొలి విడతలోనే 5,00,000 టీకాలను అందజేయడం వంటి చర్యలు తీసుకున్నందుకు ఈ అవార్డును మోడికి ప్రదానం చేస్తున్నారు. భూటాన్‌కు మోడి చేరుకున్నాక అక్కడి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. ఇంధన వినియోగం, ఆహార సురక్షిత ప్రమాణాలపై ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరగనున్నాయి. థింపులో భారత నిధులతో నిర్మించిన ఆస్పత్రిని మోడి ప్రారంభించనున్నారు. ఆ దేశ 13వ పంచవర్ష ప్రణాళిక, వివిధ రంగాల్లో భారత్ అందించాల్సిన సాయంపై చర్చలు జరగనున్నాయి. అస్సాం సమీపంలోని భూటాన్‌లో 'గెల్ఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీ' నిర్మాణం అంశం కూడా ఈ సందర్భంగా ప్రస్తావనకు రానుంది.

## దక్షిణాదిపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం!

దేశంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. సాధారణంగా ఎన్నికలంటేనే హైవోల్టేజ్. ఇప్పుడు ఎన్నికలు వేసవి కాలంలో జరుగుతున్నందున మరింత హీట్ రాజుకోనున్నాయి. మరోవైపు కేంద్రంలో తిరిగి ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్న సర్వేలతో ఎన్‌డిఎ నేతలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. అయితే ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి 'ఇండియా' కూటమిని ఏర్పాటు చేసినా అధికారం వైపుగా తగినన్ని సీట్లు వస్తాయనడంలో అనుమానమేనని ఇప్పటివరకూ విడుదలైన సర్వేలు చెబుతున్నాయి. ప్రధానంగా బిజెపికి దక్షిణాది రాష్ట్రాల్లో తగిన ప్రాతినిధ్యం తక్కువే అని చెప్పాలి. అయితే నిన్నమొన్నటి వరకు బిజెపి కర్నాటక రాష్ట్రంలో అధికారంలో ఉంది. ఆ తరువాత స్థానంలో తెలంగాణ రాష్ట్రమనే చెప్పాలి. అయితే ఇక్కడి బిజెపికి ఆశించినన్ని స్థానాలు లభించకపోయినా పార్టీ బలం గా పని చేస్తుందని చెప్పొచ్చు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఇప్పటికే రెండు దఫాలు పాలన సాగించింది. మూడోసారి హ్యాట్రిక్ సాధించేందుకు శరవేగంగా అడుగులు వేస్తోంది. మొదటి నుండీ ఎన్‌డిఎ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తోందన్న విమర్శలు వస్తూనే ఉన్నా వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం దక్షిణాదిలో బిజెపి పార్టీని బలోపేతం చేసుకోవడానికే చూస్తోందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని పలువురు వాదిస్తున్నారు. పన్ను రాబడిలో తమకు తక్కువ వాటా ఇస్తున్నారని తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాల మధ్య ఆర్థిక సమాఖ్య ఏర్పాటు చేయాలని కూడా కర్నాటక డిమాండ్ చేస్తోంది. పన్నుల ద్వారా తమకు రావాల్సిన వాటాలో తక్కువ నిధులు పంపిణీ చేస్తున్నారని గత కొద్ది రోజులుగా కేరళ, కర్నాటక రాష్ట్రాలు కేంద్రంపై ఆరోపణలు గుప్పిస్తున్నాయి. తమిళనాడు ప్రభుత్వం సుదీర్ఘ కాలంగా ఆరోపణ చేస్తుండగా, తాజాగా ఇతర దక్షిణాది రాష్ట్రాలు కూడా ఆ రాష్ట్రానికి మద్దతుగా నిలిచాయి. ఇదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక సమాఖ్య ఏర్పాటుకు కర్నాటక ప్రయత్నిస్తోంది. 2024 ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రం మధ్యంతర ఆర్థిక బడ్జెట్ సమర్పించిన తర్వాత, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ సోదరుడు, కాంగ్రెస్ ఎంపి డికె సురేశ్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలను ఇలా నిర్లక్ష్యం చేస్తే ప్రత్యేక దేశం డిమాండ్‌ను లేవనెత్తాల్సి వస్తుందని అన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలు భారీ చర్చకు దారి తీశాయి. అంతేకాదు నిధుల పంపిణీలో కర్నాటకను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తూ కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఫిబ్రవరి 7న ఢిల్లీలో నిరసన కార్యక్రమం కూడా చేపట్టారు.ఆ మరునాడు కేరళకు చెందిన ఎంఎల్ఎలు, ఎంపిలు కూడా తమ రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ఢిల్లీలో నిరసనకు దిగారు. ఆ కార్యక్రమానికి ప్రతిపక్షాలను కూడా ఆహ్వానించారు. తమిళనాడులోని డిఎంకె కూడా ఈ నిరసనలో పాల్గొంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఇదే రకమైన ప్రకటన చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిధుల పంపకానికి సంబంధించి గత కొన్నేళ్లుగా చర్చలు జరుగుతున్నాయి. రాష్ట్రాల నుంచి సేకరించిన నిధులు కేంద్ర ప్రభుత్వానికి వెళ్ళిన తర్వాత తిరిగి ఆయా రాష్ట్రాలకు పంపిణీ అవుతాయి. ఈ నిధుల కేటాయింపు వివిధ ప్రమాణాల ఆధారంగా జరుగుతున్నది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ప్రకారం ఈ నిధుల కేటాయింపు ఎలా చేయాలో నిర్ణయించడానికి ప్రతి ఐదేళ్లకు ఒక ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేస్తారు. ఈ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు పంచుకుంటాయి. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు (2021- 2026) అమలులో ఉన్నాయి. అయితే 13వ ఆర్థిక సంఘం ఉన్నంత వరకు ఆదాయంలో 32% మాత్రమే రాష్ట్రాలకు పంపిణీ అవుతుంది. అయితే 14వ ఆర్థిక సంఘం ఈ విధానాన్ని కాస్తంత మార్చింది. రాష్ట్రాలకు నిధుల కేటాయింపును 32 నుంచి 42 శాతానికి పెంచింది. ప్రతి రాష్ట్రం ఈ 42 శాతం నిధులను ఎలా పంచుకోవాలో 14వ ఫైనాన్స్ కమిషన్ నిర్ణయిస్తుంది. ఈ భాగస్వామ్యం ఆరు అంశాలను దృష్టిలో పెట్టుకొని మంజూరు చేస్తారు. అందులో రాష్ట్రాల విస్తీర్ణం (15% ), రాష్ట్రాల జనాభా (15%), అత్యల్ప తలసరి ఆదాయం (45%), అటవీ, పర్యావరణం (10%), పన్ను వసూలులో రాష్ట్రాల సామర్థ్యం (2.5%) ఉన్న రాష్ట్రానికి అదనపు నిధులు, జనాభా నియంత్రణలో రాష్ట్రాల పని తీరు (12.5%) ఉన్నాయి. 70వ దశకం మధ్యలో భారత దేశం తన జనాభా పెరుగుదలను నియంత్రించే ప్రయత్నాలను ముమ్మరం చేయడం ప్రారంభించింది.తొలి జాతీయ జనాభా విధానాన్ని 1976లో రూపొందించారు. దీని తర్వాత ఒక్కో రాష్ట్రం ఒక్కో స్థాయిలో జనాభా నియంత్రణ ప్రారంభించింది. కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల రేటు తగ్గడం మొదలైంది.కానీ ఉత్తరాది రాష్ట్రాల్లో అలా జరగలేదు. జనాభా వేగంగా పెరగడం కొనసాగింది. ఆ విధంగా 1976 తర్వాత ఏర్పాటైన ఫైనాన్స్ కమిషన్లు 1971 జనాభా లెక్కలను ప్రాతిపదికగా ఉపయోగించాయి. 14వ ఆర్థిక సంఘం వరకు ఇదే పద్ధతి ఉంది. కానీ, 15వ ఆర్థిక సంఘం తాజా జనాభా లెక్కలను ఉపయోగించాలని ఆదేశించింది. దీంతో 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. 'కేంద్ర ప్రభుత్వానికి అత్యధికంగా ఆదాయం వచ్చే రాష్ట్రాలు దక్షిణ భారత రాష్ట్రాలు. కానీ వాటిని ఉత్తరాది రాష్ట్రాల అభివృద్ధికి మాత్రమే ఉపయోగిస్తున్నారు' అని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతం లో ఆరోపించారు.15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన సిఫార్సులు దక్షిణాది రాష్ట్రాలకు మరో షాక్ ఇచ్చాయి. జనాభా నియంత్రణలో మెరుగైన పనితీరు కనబరిచిన రాష్ట్రాలకు అదనపు పాయింట్లు ఇస్తామని ఫైనాన్స్ కమిషన్ చెప్పగా, ప్రారంభ సంవత్సరంగా 1976కి బదులు 2011ని పరిగణనలోకి తీసుకున్నారు. దీని ఫలితంగా 1970, 80లలో జనాభాను భారీగా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు ఆశించిన ప్రయోజనం పొందలేదు.

# అడపాదడపా ఉపవాసం చేస్తున్నారా....?




ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్(అడపాదడపా ఉపవాసం) వల్ల గుండె జబ్బులు వస్తాయని, స్ట్రోక్ వస్తుందని గత నాలుగైదు రోజులుగా ఎన్నో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మనం ఆహారాన్ని తీసుకున్న వెంటనే నోట్లో నుంచే జీర్ణక్రియ అనేది ప్రారంభమవుతుంది. లాలాజలంలో టయలిన్ అనే ఎన్జైమ్ ఉంటుంది. మన జీర్ణాశయంలో 4 గంటల పాటు ఉండి అక్కడ జీర్ణాశయంలో ఉండే హైడ్రోక్లోరిక్ యాసిడ్.. కాలేయం నుంచి వచ్చే కాలేయ రసాలు బైల్ యాసిడ్స్, క్లోమం నుంచి వచ్చే ఎన్జైమ్‌లు అన్ని కూడా ఈ ఆహారంతో కలుస్తాయి. ఈ ప్రాసెస్ అంతా జరగడానికి జీర్ణాశయం నుంచి మన ఆహారం బయటకు వెళ్లడానికి 6 గంటల సమయం పడుతుంది. జీర్ణాశయం నుంచి ఆహారం కిందకు వెళ్తేనే మరలా మనకు ఆకలి వేసినట్టు అనిపిస్తుంది. కానీ అక్కడే మనం పప్పులో కాలేస్తాం. అసలైన జీర్ణ వ్యవస్థ.. అసలైన ఆహారం జీర్ణం కావడం 6 గంటల తర్వాతే ప్రారంభమవుతుంది. దీనిని ఇంటర్ డైజెస్టివ్ ఫేస్ అని అంటారు. ఈ ఆహారం జీర్ణకోశం నుంచి కిందకు వెళ్లిన తర్వాత దాదాపు 3 మీటర్ల పొడుగున ఉండే చిన్న ప్రేగుల ద్వారా వెళ్తూ ఉంటుంది. అప్పుడు మన ఆహారంలో ఉన్న పదార్థాల్ని గ్లూకోజ్ గానూ ప్రోటీన్ లాగానే విభజించి వాటిని చిన్న ప్రేగులలో ఉన్న విల్లై ద్వారా అబ్సార్బ్ చేసుకొని అవి మరలా బ్లడ్‌లో కలిసి లివర్‌కు వెళ్లి కొంత స్టోర్ అయ్యి మనకు శక్తిని ప్రసాదిస్తాయి. తరువాత మిగిలిన వ్యర్థ పదార్థాలు పెద్ద ప్రేగులోకి వెళ్లి వీలైనంత నీటిని పీల్చుకొని విసర్జన జరుగుతుంది. ఇలా జీర్ణం కావడానికి మొత్తం 24 గంటల సమయం పడుతుంది. మన శరీరానికి కావలసిన శక్తిని ప్రసాదించేది ఇంటర్ డైజెస్టివ్ ఫేస్ అనే 16 గంటల సమయమే.. మనం చాలామంది జీర్ణకోశంలో ఆహారం ఉంటేనే మనకి శక్తి వస్తుంది అని అనుకుంటాం అది తప్పు.

# మధుమేహ వ్యాధిగ్రస్తులు కుంకుమ పువ్వు




ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మసాలా దినుసు ఏదంటే టక్కున గుర్తొచ్చేది కుంకుమపువ్వు. ఈ పువ్వు ఉత్పత్తికి సాగు చేసే విధానం కారణంగా, కుంకుమపువ్వు ధర అత్యధికంగా ఉంటుంది. నిజానికి.. ఇతర మసాలా దినుసుల కంటే కుంకుమపువ్వు వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఎక్కువ. అవేంటో తెలుసుకుందాం.. కొన్నిసార్లు కోపం రావడం, కొన్నిసార్లు ఏడవడం.. ఇలాంటి మానసిక కల్లోలం తరచుగా రావడం అస్సలు మంచిది కాదు. ఈ పరిస్థితిలో కుంకుమపువ్వు సహాయం తీసుకోవచ్చు. కుంకుమపువ్వు మనస్సును ఆరోగ్యంగా ఉంచుతుందని, డిప్రెషన్ లక్షణాలను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆందోళనను తగ్గించడంలోనూ కుంకుమ పువ్వు సహాయపడుతుంది. కుంకుమపువ్వులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కుంకుమపువ్వు తినడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఆహారంలో కుంకుమపువ్వును తప్పక తీసుకోవాలి. ముఖ్యంగా కుంకుమపువ్వు మహిళల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రీ-మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్ సమస్యకు కుంకుమపువ్వు మేలు చేస్తుంది. అంటే రుతుక్రమం రాకముందే కలిగే మానసిక, శారీరక అనారోగ్యాన్ని కుంకుమపువ్వు దూరం చేస్తుంది. కాలు నొప్పి, మూడ్ స్వింగ్స్ వంటి లక్షణాలను నియంత్రిస్తుంది. రోజూ కుంకుమపువ్వు కలిపిన టీ లేదా పాలు తాగడం వల్ల బరువు కూడా తగ్గవచ్చు. కుంకుమపువ్వు ఆకలిని అణిచివేసి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ మసాలాలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఊబకాయాన్ని నివారిస్తాయి. జీవక్రియ రుగ్మతలను తొలగిస్తాయి. కుంకుమపువ్వు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కుంకుమపువ్వులోని యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. కుంకుమపువ్వులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కుంకుమపువ్వు తినడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# బార్లీ వాటర్ తాగడం నేర్చుకోండి...!




రోజూ బార్లీ వాటర్ తాగడం వల్ల వివిధ రకాల వ్యాధులను దూరం చేసుకోవచ్చు. అవసరమైన పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. బార్లీలో నీటిలో కరిగే, కరగని ఫైబర్, విటమిన్లు, కాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, జింక్, కాపర్ మరియు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. బార్లీ నీరు మూత్రనాళం, మూత్రాశయం వంటి ప్రాంతాలలో ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. బార్లీ వాటర్‌లోని మూత్రవిసర్జన లక్షణాలు దీనికి సహాయపడతాయి. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ విషయంలో ఇన్ఫెక్షన్ తగ్గించేందుకు రోజూ బార్లీ వాటర్ తాగండి. బార్లీ నీటిలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది మంచి జీర్ణక్రియ, పేగు ఆరోగ్యానికి సహాయపడుతుంది. బార్లీలో ఉండే ఫైబర్ బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఎందుకంటే పీచు ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచే అనుభూతి చెందడానికి సహాయపడుతుంది. బార్లీలో ముఖ్యంగా బీటా-గ్లూకాన్ అని పిలిచే ఒక రకమైన కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. బార్లీ వాటర్‌లోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా అనేక వ్యాధులను దూరం చేస్తాయి. బార్లీ నీటిలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెరగకుండా చేస్తుంది. మధుమేహం ఉన్న వ్యక్తులలో స్థిరమైన గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి బార్లీ నీరు సహాయపడుతుంది.

# థైరాయిడ్ తగ్గాలంటే ఇవి తినాల్సిందే..?




ఈ రోజుల్లో చాలా మందిని కూడా ఎంతగానో వేధిస్తున్న సమస్య థైరాయిడ్. ఈ సమస్య ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా వస్తుంది. ఇది తీవ్రమైన జీవనశైలి వ్యాధి, ఇది చాలా కాలంగా సరైన ఆహారం ఇంకా నిశ్చల జీవనశైలిని అనుసరించడం వల్ల మహిళల్లో ఎక్కువగా వస్తుంది. పసుపు పాలు ఎంతో ఆరోగ్యకరమైన, చాలా ప్రయోజనకరమైన పానీయం. అందుకే ఖచ్చితంగా ప్రతిరోజూ కూడా పసుపు పాలు తాగాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్న ఈ పానీయం థైరాయిడ్ గ్రంధి వాపును ఎంతో తగ్గిస్తుంది. దీన్ని తాగడం వల్ల శరీరంలో హార్మోన్ల సమతుల్యత కూడా మెరుగుపడుతుంది. చమోమిలే టీ, గ్రీన్ టీ, అల్లం టీ, ఫెన్నెల్, జీలకర్ర, ఆకుకూరల వంటి కొన్ని హెర్బల్ టీలు తాగడం థైరాయిడ్ మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇవి శరీరంలో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇంకా అంతేకాకుండా, ఇది ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలను కూడా అందిస్తుంది. అలాగే ఆకుకూరల రసంలో పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వాటిలో చాలా ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ జ్యూస్ తాగడం వల్ల శరీరంలోని రక్తహీనత తొలగిపోయి రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా, అవి థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో లక్షణాలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. బీట్‌రూట్, క్యారెట్ జ్యూస్‌లో విటమిన్ ఎ, బి, సి, ఐరన్, ఫోలిక్ యాసిడ్‌తో పాటు లైకోపీన్, ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ జ్యూస్ తాగడం వల్ల థైరాయిడ్ గ్రంధికి అవసరమైన పోషణ అందుతుంది. దాని పనితీరు కూడా మెరుగుపడుతుంది. ఎన్నో ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న మజ్జిగ ప్రేగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన ప్రోబయోటిక్ గా ఉపయోగపడుతుంది. ఇది ప్రేగులలో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడుతుంది. దీన్ని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. థైరాయిడ్ పనితీరు మెరుగుపడుతుంది. ఇంకా ఎన్నో సమస్యలను దూరం చేస్తుంది.

# మైగ్రేన్ తగ్గిపోవాలంటే....?



మైగ్రేన్ తగ్గిపోవాలంటే క్రమంగా కెఫిన్ తీసుకోవడం ఖచ్చితంగా తగ్గించాలి. ఎల్లప్పుడూ కూడా హైడ్రేటెడ్ గా ఉండాలి. అలాగే ఖచ్చితంగా ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌ను మైంటైన్ చేస్తూ ఉండాలి. ఇంకా అలాగే యోగా వంటి వ్యాయామాలు అలవాటు చేసుకోండి. ఖచ్చితంగా సమయానికి నిద్రపోవాలి. అధిక ఉష్ణోగ్రతలు గాలి నాణ్యతను మరింత దిగజార్చుతాయి. ఇది కాలుష్యం, అలెర్జీ కారకాలకు దారితీస్తుంది. కొంతమందికి ఈ వాతావరణ మార్పు సైనస్ తలనొప్పిని ప్రేరేపిస్తుంది. మైగ్రేన్ పరిస్థితులను తీవ్రతరం చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. మైగ్రేన్ రిస్క్ తగ్గాలంటే కొన్ని ఆహారాలు, పానీయాలు మానుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కార్బోనేటేడ్ డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్ ఇంకా కాఫీ మైగ్రేన్‌లను తీవ్రతరం చేస్తాయి. కొంతమందికి వేసవిలో మైగ్రేన్‌లు ఎక్కువ అవుతాయి. ఇది ప్రధానంగా అధిక ఉష్ణోగ్రత, తేమ, పగటిపూట సూర్యరశ్మికి గురికావడం వంటి కారణాల వల్ల జరుగుతుంది. కెఫీన్ కొందరిలో మైగ్రేన్‌లను మరింత తీవ్రతరం చేస్తుంది. కెఫిన్ కలిగిన పానీయాల వినియోగం వల్ల మైగ్రేన్‌లు, తేలికపాటి నిర్జలీకరణంపై ప్రత్యక్ష ప్రభావం వల్ల తలనొప్పి రావచ్చు. సన్‌స్క్రీన్ లోషన్స్ లేదా పెస్టిసైడ్స్‌లోని కొన్ని రసాయనాలు వాటి బలమైన సువాసనల కారణంగా మైగ్రేన్ బాధితులలో తలనొప్పిని ప్రేరేపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. వేసవి కాలంలో తలనొప్పులు రావడానికి ప్రధాన కారణం ఉష్ణోగ్రతలు పెరగడమే అంటున్నారు వైద్యులు. డీహైడ్రేషన్ మైగ్రేన్‌లకు కారణమవుతుంది. విపరీతమైన వేడి డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. మీరు ఉపశమనం కోసం మాత్రను తీసుకునే ముందు మీ శరీరం బాగా హైడ్రేట్ అయ్యిందని నిర్ధారించుకోండి. అప్పుడు నీరు పుష్కలంగా తాగాలి. ఎలక్ట్రోలైట్స్ కోల్పోకుండా ఉండటానికి నిమ్మకాయ నీటిలో ఉప్పు కలుపుకుని తాగితే మంచిది. మైగ్రేన్ సమస్య చాలా మందిని కూడా ఎంతగానో ఇబ్బంది పెడుతుంది. వేసవి కాలంలో మైగ్రేన్ బాధితుల సంఖ్య పెరుగుతుందని అనేక నివేదికలు సూచిస్తున్నాయి. వేసవి కాలంలో మైగ్రేన్లు మరింత తీవ్రమవుతాయి కాబట్టి ఖచ్చితంగా పైన పేర్కొన్న జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించండి.

# నిద్రలేమికి చెక్ పెట్టే ఆహారాలు..?



నిద్రలేమి కారణంగా బలహీనమైన రోగనిరోధక శక్తి, అధిక రక్తపోటు, బలహీనమైన జ్ఞాపకశక్తి ఇంకా అలాగే దృష్టి లేకపోవడం వంటి సమస్యలకు ఖచ్చితంగా దారి తీస్తుంది. సరిగ్గా నిద్ర లేకపోవడం వల్ల చిరాకు, అలసట ఇంకా అలాగే మానసిక కల్లోలం వంటి సమస్యలు కూడా ఎక్కువగా వస్తాయి. అయితే తీసుకునే ఆహారంలో కొన్ని మార్పులని చేసుకోవడం వల్ల ఖచ్చితంగా మనం నిద్రలేమి సమస్యకి చాలా ఈజీగా చెక్ పెట్టవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం. యాపిల్స్‌లో ఫైబర్, నేచురల్ షుగర్స్ ఉంటాయి, ఇవి మన శరీరంలో బ్లడ్ షుగర్‌ని మెయింటెయిన్ చేయడానికి సహాయపడతాయి. రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోవడం వల్ల మంచి నిద్ర వస్తుంది. బొప్పాయిలో విటమిన్ సి, ఇ, ఫోలేట్ , పొటాషియం పుష్కలంగా ఉంటాయి. పొటాషియం కండరాలను రిలాక్స్ చేస్తుంది. ఇందులో పాపైన్ అనే ఎంజైమ్ కూడా ఉంటుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మంచి జీర్ణక్రియ వల్ల నిద్ర కూడా మెరుగుపడుతుంది. నారింజ అనేది యాంటీ ఆక్సిడెంట్లకు పెట్టింది పేరు.

# బేబీ కార్న్ ఉపయోగాలు.....!



సాధారణంగా మనం స్వీట్ కార్న్, మొక్కజొన్నలు వంటివి చూస్తూనే ఉన్నాము. అయితే బేబీ కార్న్ అనేది కూడా చాలా రుచికరమైనవే.. ఇవి పూర్తిగా ఆకులతో చుట్టబడినట్టుగా ఉంటాయి. పురుగుమందుల ప్రభావం కూడా పెద్దగా ఉండదు.. బేబీ కార్న్ లో ఎక్కువగా కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్స్, క్యాల్షియం, విటమిన్ ,ఐరన్ వంటివి చాలా సమృద్ధిగా లభిస్తాయి. ఇందులో ఎలాంటి కొవ్వు లేకుండా ఫైబర్ కంటెంట్ మాత్రమే పుష్కలంగా లభిస్తుంది. ఇందులో కూడా చాలా తక్కువ క్యాలరీలు కలిగి ఉంటుంది. దీనివల్ల గుండె ఆరోగ్యంగా ఉండేలా సహాయపడుతుంది. బేబీ కార్న్ అనేది యాంటీ ఆక్సిడెంట్ పవర్ హౌస్గా పిలుస్తారు. ఇది రోగనిరోధక వ్యవస్థను సైతం వెంటనే అందించడానికి సహాయపడతాయి. బేబీ కార్న్ మంచి ఆరోగ్యాన్ని కూడా కాపాడడానికి అవసరమైన సమయాలలో విటమిన్స్ ఖనిజాలు కూడా అందిస్తాయి. బేబీ కార్ల‌లో డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు తినడం వల్ల రక్తంలో ఉండేటువంటి చక్కెర స్థాయిలను కూడా పెరగకుండా చేస్తుంది. జీర్ణ క్రియ సమస్యలతో ఇబ్బంది పడేవారు.. ఇది ఒక దివ్య ఔషధంలా పనిచేస్తుంది. బేబీ కార్న ఎక్కువగా ఫైబర్ కంటెంట్ ఉండడం వల్ల జీర్ణక్రియలో సహాయపడతాయి. సాధారణ ప్రేగు కదలికలను కూడా ప్రోత్సహించడానికి అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారికి ఈ బేబీ కార్న్ చాలా మంచిది. బేబీ కార్న తినడం వల్ల చర్మానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందట. ఇందులో విటమిన్-%ఇ% పుష్కలంక లభిస్తుంది. ఇందులో ఉండే పోషకాలు చర్మ కణాలను సైతం పునరుద్ధరించడానికి ఉపయోగపడతాయి.. చర్మం మృదువుగా కనిపించిన కొలెస్ట్రాల్ తగ్గాలంటే వీటిని తినాల్సిందే. ఇందులో ఉండేటువంటి ఫైబర్ కొలెస్ట్రాలను సైతం తగ్గించడానికి ఉపయోగపడుతుందట. బేబీ కార్న్ లో కెరోటి నాయుడులు ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి కూడా ఉపయోగపడతాయి. బేబీ కార్న్ లో పొటాషియం మరియు ఫైబర్ కలయిక ఉండటం వల్ల రక్తపోటును కూడా నియంత్రించడానికి సహాయపడుతుంది. దీనివల్ల ఆరోగ్యంగా కూడా ఉండవచ్చు. ఇవి పూర్తిగా ఆకులతో చుట్టబడినట్టుగా ఉంటాయి. పురుగుమందుల ప్రభావం కూడా పెద్దగా ఉండదు.. బేబీ కార్న్ లో ఎక్కువగా కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్స్, క్యాల్షియం, విటమిన్ ,ఐరన్ వంటివి చాలా సమృద్ధిగా లభిస్తాయి.

# 'విశ్వంభర' కి బురద కష్టాలు..!



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ఠ దర్శకత్వంలో 'విశ్వంభర' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ఠ దర్శకత్వంలో 'విశ్వంభర' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. త్రిష హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో భారీ స్టార్ కాస్ట్ నటిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. సినిమా విడుదలకు ఇంకా చాలా సమయం ఉన్నా కూడా బ్రేక్ తీసుకోకుండా బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు. మొన్నటి వరకు పాట చిత్రీకరణలో పాల్గొన్న విశ్వంభర యూనిట్ సభ్యులు ఒక్క రోజు కూడా గ్యాప్ తీసుకోకుండా వెంటనే యాక్షన్ మూడ్ లోకి వెళ్లి పోయారు. రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన ప్రత్యేక సెట్టింగ్ లో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరుపుతున్నట్లు యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తుంది.

ఇన్ని రోజులు విశ్వంభర సినిమా షూటింగ్ సాఫీగా సాగింది. అయితే ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో చేస్తున్న యాక్షన్ సన్నివేశం చిత్రీకరణ మాత్రం కాస్త కఠినంగా మారిందట. కథ డిమాండ్ మేరకు ఈ యాక్షన్ సన్నివేశంను బురద, దుమ్ములో చిత్రీకరిస్తున్నారట.

చిరంజీవి డూప్ ను ఉపయోగించకుండా ఈ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. స్వయంగా చిరంజీవి పదుల సంఖ్యలో ఫైటర్స్ తో బురద, దుమ్ము మరియు నీటిలో పోరాటం చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. షూటింగ్ కోసం ప్రత్యేకంగా బురద తయారు చేసినా కూడా షూటింగ్ సమయంలో యూనిట్ సభ్యులకు ఏదో ఒక సమస్య వస్తుందట. అయినా కూడా తగ్గకుండా షూటింగ్‌ను జరుపుతున్నట్లు సమాచారం అందుతోంది. ఇప్పటికే ఆ షెడ్యూల్ సగానికి పైగా పూర్తి అయ్యింది. త్వరలోనే ఆ బ్యాలెన్స్ యాక్షన్ పార్ట్ ను కూడా పూర్తి చేసి తిరిగి టాకీ పార్ట్ షూటింగ్ ను నిర్వహించబోతున్నారు.



తెలుగుతో పాటు తమిళ సినిమాల్లో కూడా నటించిన కీర్తి సురేష్ అక్కడ కూడా స్టార్ క్రేజ్ తెచ్చుకుంది నేను శైలజ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన మలయాళ భామ కీర్తి సురేష్ మొదటి సినిమాతోనే తెలుగు ఆడియన్స్ మనసులు దోచేసింది. అప్పటి నుంచి తెలుగులో రాణిస్తూ వస్తుంది. తెలుగుతో పాటు తమిళ సినిమాల్లో కూడా నటించిన కీర్తి సురేష్ అక్కడ కూడా స్టార్ క్రేజ్ తెచ్చుకుంది. మహానటి సినిమా తర్వాత ఆమె రేంజ్ మరింత పెంచు కుంది. ఆ సినిమాలో కీర్తి సురేష్ నటనకు నేషనల్ అవార్డు కూడా వచ్చింది. మహానటి తర్వాత కీర్తి సురేష్ మరిన్ని ప్రయోగాలు చేయాలని అనుకున్నా ఆమెకు అందుకు తగినట్టుగా ఆఫర్లు రాలేదు. కమర్షియల్ సినిమాలు చేస్తూ అడపాదడపా వెరైటీ ప్రయత్నాలు చేస్తూ వచ్చింది కీర్తి సురేష్. లాస్ట్ ఇయర్ దసరా తో తెలుగులో మరోసారి తన మార్క్ హిట్ అందుకున్న కీర్తి సురేష్ తన టాలెంట్ గుర్తించాలని మరోసారి అందరికీ షాక్ ఇచ్చింది. ప్రస్తుతం తమిళంలో మూడు సినిమాలు చేస్తున్న కీర్తి

## మహానటి మళ్లోటి కొట్టాల్సిందే..!

సురేష్‌కు తెలుగు నుంచి పెద్దగా ఆఫర్లు రావట్లేదని చెప్పొచ్చు. లాస్ట్ ఇయర్ మెగాస్టార్ చిరంజీవి తో భోళా శంకర్ సినిమా చేసిన కీర్తి సురేష్ ఆ సినిమా ఫ్లాప్ వల్ల ఎఫెక్ట్ అయ్యింది. తెలుగు కన్నా తనకు అవకాశాలు ఇస్తున్న కోలీవుడ్ మీదే దృష్టి పెట్టాలని ఫిక్స్ అయ్యింది. అయితే తెలు గులో మరో మహానటి లాంటి సినిమా పడితే కానీ కీర్తి సురేష్ టాలెంట్ ఏంటన్నది అర్థం కాదు. ఈమధ్యనే అమ్మడు బాలీవుడ్ లో కూడా ఎంట్రీ ఇచ్చింది. అక్కడ కూడా తన నటనతో బీ టౌన్ ఆడియన్స్ మెప్పు పొందాలని చూస్తుంది కీర్తి సురేష్. సౌత్ లో తన అభినయంతో మెప్పించిన కీర్తి సురేష్ నార్త్ సైడ్ కూడా తన ప్రభా వం చూపించాలని ఫిక్స్ అయ్యింది. అయితే కీర్తి సురేష్ బాలీవుడ్ లో గ్లామర్ షో చేస్తుందా.. బీ టౌన్ ఆడియన్స్ ను మెప్పించాలంటే స్కిన్ షో కంపల్సరీ మరి దాని కి కీర్తి సురేష్ రెడీ అయ్యిందా లాంటి వాటికి సమాధానం దొరకాల్సి ఉంది. రీసెం ట్‌గా తెలుగు పాన్ ఇండియా సినిమాలో కీర్తి సురేష్ ఛాన్స్ అందుకుందని ఒక వార్త వచ్చింది. అట్లీ డైరెక్షన్ లో అల్లు అర్జున్ చేస్తున్న సినిమాలో అమ్మడికి ఛాన్స్ వచ్చిందని చెబుతున్నారు. ఓ పక్క హిందీ సినిమాలు మరోపక్క తెలుగు పాన్ ఇండి యా సినిమాలతో నేషనల్ లెవెల్ ఆడియన్స్ ని మెప్పించాలని చూస్తుంది అమ్మడు.

# 'షాకవ్వడానికి రెడీగా ఉండండి.. మాటలు కూడా రావు'.. ఫ్యాన్స్‌కి శివాజీ సర్‌ప్రైజ్



బిగ్‌బాస్ తర్వాత శివాజీ సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. వరుసగా వెబ్ సిరీస్, సినిమాలకి సైన్ చేస్తూ బిజీగా ఉన్నాడు. అయితే తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టాడు శివాజీ. సినిమాల్లో ఎవరికి ఎప్పుడు ఎలా బ్రేక్ వస్తుందో అస్సలు చెప్పలేం. కొంతమంది తొలి సినిమాతోనే స్టార్ హోదా దక్కించుకొని రికార్డులు క్రియేట్ చేస్తూ ఉంటారు. మరికొంతమందికి దశాబ్దాల తర్వాత సక్సెస్ వస్తూ ఉంటుంది. శివాజీ పరిస్థితి కూడా ఇదే. ఒకప్పుడు హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా 90కి పైగా సినిమాలు చేసిన శివాజీ.. డబ్బింగ్ ఆర్టిస్టుగా కూడా సత్తా చాటాడు. ఆ తర్వాత పాలిటిక్స్ అంటూ కెరీర్‌ను మధ్యలోనే వదిలేశాడు. దీంతో ఊహించని విధంగా ఇండస్ట్రీకి దూరమైపోయాడు. కానీ 52 ఏళ్ల వయసులో బిగ్‌బాస్‌లో అడుగుపెట్టి శివాజీ ఘనంగా సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టాడు.

ఊహించని విధంగా ఆడియన్స్ నుంచి మద్దతు సాధించి మూడో ప్లేస్‌లో నిలిచాడు. ఇక బయటికి వచ్చిన తర్వాత మిడిల్ క్లాస్ బయోపిక్ వెబ్ సిరీస్‌తో సూపర్ హిట్ అందుకున్నాడు శివాజీ. ఇక ఇప్పుడు స్టార్ హీరోల సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో అవకాశాలు వస్తున్నా యంటూ శివాజీ ఇటీవల చెప్పాడు. అయితే తాజాగా శివాజీ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఓ పోస్ట్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది.

ఏంటి అన్నా ఇది? తాజాగా డైరెక్టర్ తరుణ్ భాస్కర్‌తో కలిసి ఉన్న కొన్ని ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు శివాజీ. "సర్‌ప్రైజ్ కోసం రెడీగా ఉండండి.. చేయబోయేది ఏంటో తెలిస్తే మీకు మాటలు కూడా రావు" అంటూ ఈ పోస్టుకి క్యాప్షన్ ఇచ్చాడు. అయితే ఈ ఫొటోల్లో క్రికెట్ బ్యాట్స్ పట్టుకొని కనిపించారు శివాజీ,తరుణ్ భాస్కర్. ఇవి చూస్తుంటే నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నట్లుగా ఉంది. మరి శివాజీ పెట్టిన ఈ పోస్టుకి అర్థమేంటో నెటిజన్లకి అర్థం కావడం లేదు. కొంతమంది ఏమో ఎవరైనా క్రికెటర్ బయోపిక్ తీస్తున్నారేమో అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరికొంతమంది ఏమో ఏదైనా సెలబ్రెటీ క్రికెట్ మ్యాచ్ కోసం ప్రాక్టీస్ చేస్తున్నారనుకుంటా అంటూ గెస్ చేస్తున్నారు. మరి ఇది సినిమా గురించా లేక క్రికెట్ మ్యాచ్ గురించా అనేది శివాజీనే చెప్పాలి. అయితే ప్రస్తుతం శివాజీ పలు స్క్రిప్ట్స్ వింటూ ఇండస్ట్రీలో బిజీ అవ్వడానికి ట్రై చేస్తున్నాడు. మరో వైపు తరుణ్ భాస్కర్ కూడా ఇటీవల కీడా కోలా సినిమాతో ఆడియన్స్‌ను పలకరించాడు. ఈ సినిమా ఫర్వాలేదనిపించింది. మరి వీరిద్దరి కాంబోలో ఏదైనా సినిమా పడుతుందేమో చూడాలి.

ఎంటర్‌టైన్‌మెంట్ మూవీస్ తీయడంలో తరుణ్ భాస్కర్‌కి మంచి పేరు ఉంది. అలానే శివాజీకి కూడా మంచి కామెడీ టచ్ ఉంది. మరి వీరి కాంబోలో ఏదైనా ప్రాజెక్ట్ పడితే ఇంట్రెస్టింగ్‌గానే ఉంటుంది.



లేడీ సూపర్ స్టార్ రేంజ్ ఈమధ్య కాలంలో చిన్న స్టార్స్ కూడా పెద్ద మొత్తంలో పారితోషికం తీసుకుని కమర్షియల్ యాడ్స్ లో నటిస్తున్నారు. ఈ మధ్య కాలంలో చిన్న స్టార్స్ కూడా పెద్ద మొత్తంలో పారితోషికం తీసుకుని కమర్షియల్ యాడ్స్‌లో నటిస్తున్నారు. కానీ నయనతార మాత్రం కమర్షియల్ యాడ్స్ కి చాలా అరుదుగా ఓకే చెబుతూ ఉంటుంది. ఈ మధ్య కాలంలో కొత్తగా కమర్షియల్ యాడ్స్‌కి నో చెబుతూ వచ్చిన నయనతార ఎట్టకేలకు ఒక యాడ్ కి ఓకే చెప్పింది. కోలీవుడ్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం తాజాగా నయనతార ఒక కమర్షియల్

## 50 సెకన్లు రూ.5 కోట్లు...

యాడ్స్ లో నటించేందుకు ఓకే చెప్పింది. కేవలం 50 సెకన్ల యాడ్ లో కనిపించేందుకు గాను ఏకంగా రూ.5 కోట్ల పారితోషికంను అందుకుంటున్నట్లుగా సమాచారం అందుతోంది. ఏడాది పాటు ఆ కంపెనీకి సంబంధించిన ప్రమోషన్ లో నయనతార ఫోటోలు మరియు వీడియోల్లో నయనతార కనిపించబోతుంది. యాడ్ చిత్రీకరణ ఇప్పటికే ప్రారంభం అయ్యిందని తెలుస్తోంది. లేడీ సూపర్ స్టార్ గా సౌత్ ఇండియన్ భాషల్లో అన్నింట కూడా మంచి క్రేజ్ ను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. నయనతార తో యాడ్ చేస్తే అది తమిళం, తెలుగు మరియు మలయాళ, కన్నడ భాషల్లో కూడా ప్రసారం చేయవచ్చు. అందుకే అయిదు కోట్ల పారితోషికంను ఇచ్చి మరీ నటింపజేసినట్లుగా సమాచారం అందుతోంది.

# జాన్వీతో రొమాన్స్?



దేవర టీం ప్రస్తుతం గోవాకు వెళుతున్నట్టుగా తెలుస్తోంది. చాలా రోజులుగా దేవర టీం షూటింగ్‌కు గ్యాప్ ఇచ్చిన సంగతి తెలిసిందే. సైఫ్ అలీ ఖాన్‌కు గాయాలు అవ్వడంతో షూటింగ్‌ను క్యాన్సిల్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు గోవా షెడ్యూల్‌ను ప్లాన్ చేసినట్టుగా తెలుస్తోంది.

ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర షూటింగ్‌ను ఫినిష్ చేయాలని చూస్తున్నాడు. మామూలుగా అయితే ఈ మూవీ ఏప్రిల్ 5న రావాలి. మూవీ షూటింగ్‌లో భాగంగా సైఫ్ అలీ ఖాన్ గాయపడటంతో అన్నీ తారుమారయ్యాయి. సినిమా షూటింగ్ ఆగిపోయింది. దేవర చిత్రాన్ని కొన్ని రోజులు పక్కన పెట్టాల్సి వచ్చింది. ఇక సినిమాలోని భారీ వీఎఫ్ఎక్స్ పనులు కూడా పెండింగ్‌లోనే పడ్డాయి. ఇవన్నీ ఓ కొలిక్కి వచ్చేలా లేవని ఏప్రిల్ 5న సినిమాను దింపడం కష్టమని యూనిట్ భావించింది. అందుకే దేవరను దసరా బరిలోకి తీసుకొస్తున్నట్టుగా ప్రకటించేశారు. గోవాలో ఆల్రెడీ ఓ షెడ్యూల్‌ను ఎన్టీఆర్, శ్రీకాంత్ ఇలా భారీ క్యాస్టింగ్ మీద కొరటాల శివ షూట్ చేసిన సంగతి తెలిసిందే. బీచ్‌లో అలా శ్రీకాంత్, కొరటాల శివ కలిసి నడుస్తున్న వీడియోలు బాగానే వైరల్ అయ్యాయి. ఆ టైంలోనూ శ్రీకాంత్ కాలికి గాయమైనట్టుగా వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు దేవర టీంలో కదలికలు వచ్చాయని తెలుస్తోంది. పది రోజుల పాటు గోవాలో దేవర షూటింగ్ జరుగుతుందని సమాచారం.

గోవా షెడ్యూల్‌లో ఓ సాంగ్ కూడా షూట్ చేస్తారని తెలుస్తోంది. అయితే ఇది ఎన్టీఆర్, జాన్వీ కపూర్ మీద ఉంటుందా? లేదా ఏదైట్కనా స్పెషల్ సాంగా? అన్నది మాత్రం క్లారిటీ లేదు. దేవర షూటింగ్ మాత్రం నెక్ట్స్ గోవాలో జరుగుతుందనేది మాత్రం పక్కా. ఆల్రెడీ గోవాకు ఎన్టీఆర్ బయల్దేరాడు. ఎయిర్ పోర్ట్ వద్ద ఎన్టీఆర్ కనిపించిన విజువల్స్ కూడా నెట్టింట్లో బాగానే ట్రెండ్ అయ్యాయి. ఆర్ఆర్ఆర్ తరువాత చాలా టైం తీసుకుని కొరటాల శివతో దేవర సినిమాను తీస్తున్నాడు ఎన్టీఆర్. కళ్యాణ్ రామ్ నందమూరి ఆర్ట్స్ బ్యానర్, యువసుధ బ్యానర్లు సంయుక్తంగా ఈ దేవరను నిర్మిస్తున్నాయి. ఈ మూవీ తరువాత ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ ప్రాజెక్ట్ ఉండేలా కనిపిస్తోంది.



రెండేళ్లగా సీనియర్ బ్యూటీ టబు కెరీర్ జెట్ స్పీడ్‌తో దూసుకుపోతుంది రెండేళ్లగా సీనియర్ బ్యూటీ టబు కెరీర్ జెట్ స్పీడ్ తో దూసుకుపోతుంది. 50 ఏళ్ల వయసులోనూ టబు సత్తా చాటుతుంది. స్టార్ హీరోల చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కొనసాగుతూనే హాట్ పాత్రల్లోనూ నటిస్తోంది. 50 ఏళ్ల వయసులోనూ టబు రొమాంటిక్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదని నిరూపిస్తుంది. కుర్ర హీరోలతో ఘాటైన రొమాంటిక్ సన్నివేశాల్లో తనదైన మార్క్ వేస్తోంది. పాత్రని బట్టి టబు తనని తాను మౌల్డ్ చేసుకుంటూ నవతరం భామలకు ధీటుగా అవకాశాలు అందుకుంటుంది. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లతో నే టబుని ఎంత హాట్ గా హైలైట్ చేస్తున్నారో? అర్థమైంది. అందచందాలతో ప్రయాణికుల్ని బురిడికొట్టించే పాత్రలో నటిస్తుంది. తాజాగా ఆ సినిమా ఆన్ సెట్స్ నుంచి ఓ ఫోటో లీకైంది. అందులో టబు వేడి మాములుగా లేదు. స్కిన్ టైట్ ఔట్ ఫిట్ లో టబు ఘాటు ఫోజుకు కుర్రాళ్లకు మతి చెడాల్సిందే. అమ్మడి మ్యాకప్ ..అలంకరణ ప్రతీది టబు లో రొమాంటిక్ యాంగిల్ ని హైలైట్ చేస్తుంది.

## 52 లోనూ అదే దూకుడు..

వయసు ముదిరినా ఏమాత్రం తరిగిపోని అందంతో కనికట్టు చేస్తుంది. అమ్మడి హాట్ అప్పిరియన్స్ కి మతి చెండాల్సిందే. బ్లాక్ అండ్ వైట్ లో ఉన్న పిక్ నెట్టింట వైరల్‌గా మారింది. కామెంట్ బాక్స్ లో కామెంట్లు అంతే ఘాటుగా కనిపిస్తున్నాయి. టబు బ్యూటీని పొగిడేస్తూ అభిమానులు హాట్ కామెంట్లు విసురుతున్నారు. క్రూ నుంచి ఫోటోలతోనే ఈ రేంజ్ లో రచ్చ చేస్తుంటే? సన్నివేశాలు ఇంకే రేంజ్ లో ఉంటాయో? అది ఊహకు సాధ్యమేనా అంటున్నారు. ఈ సినిమాలో టబుతో పాటు కృతిసనన్..కరీనా కపూర్ కూడా నటిస్తున్నారు. వాళ్లు సైతం అదే తీరున అందాల దాడి చేయనున్నారు. ఈ సినిమాని అన్ని పనులు పూర్తిచేసుకుని మార్చి 29న రిలీజ్ అవుతుంది.



# స్టన్నింగ్ గ్లామర్ షో

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీ.. అటు హిందీ ఇటు తెలుగు సినిమాలతో బిజీ బిజీగా గడుపుతోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీ.. అటు హిందీ ఇటు తెలుగు సినిమాలతో బిజీ బిజీగా గడుపుతోంది. తనదైన శైలితో ప్రేక్షకులను అలరిస్తూ గుర్తింపు సంపాదించుకుంటుంది. ఆమె రెమ్యూనరేషన్ కూడా రోజురోజుకు పెరిగిపోతోంది. తన అప్ కమింగ్ మూవీ కోసం కియారా రూ.13 కోట్లు అందుకున్నట్లు సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. అయితే ఈ బ్యూటీ కొన్ని నెలల క్రితమే తన ప్రియుడు, హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను పెళ్లి చేసుకుంది. ఇక వివాహం అయిన తర్వాత ఈ బ్యూటీ అసలు ఖాళీ లేదు. వరుస చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ షూటింగ్స్ లో బిజీగా గడిపేస్తోంది. ప్రస్తుతం ఈ ముంబయి అమ్మడు చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. తెలుగులో రామ్ చరణ్- శంకర్ కాంబోలో తెరకెక్కుతున్న గేమ్ ఛేంజర్ సినిమా చేస్తున్న కియారా.. బాలీవుడ్‌లో వార్ 2, డాన్ 3 మూవీల్లో నటిస్తోంది. ఇక డాన్ 3 సినిమా కోసం స్పెషల్ స్టంట్స్ కూడా నేర్చుకుంది. అయితే సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాను విడిచిపెట్టడం లేదు ఈ అమ్మడు. తన ఫ్యాన్స్ ను డిస్సపాయింట్ చేయకుండా ఎప్పటికప్పుడే గ్లామర్ ట్రీట్ ఇస్తుంటోంది. తన పర్సనల్ విషయాలతోపాటు సినిమా కహానీలు షేర్ చేసుకుంటూ పోస్టులు పెడుతోంది. గ్లామరస్ లుక్స్ ఇస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. స్కిన్ టైట్ డ్రెస్సులతోపాటు పొట్టి ఔట్ ఫిట్స్ లో అందాలు ఆరబోస్తుంటోంది. ఎప్పుడూ సోషల్ మీడియాలో కియారా పిక్స్ వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా బ్లాక్ కలర్ డ్రెస్సుల్లో కియారా దిగిన పిక్స్ చక్కర్లు కొడుతున్నాయి.

ట్రెండీతోపాటు షార్ట్ డ్రెస్సులో కియారా గ్లామర్ షోకు కుర్రాళ్లు ఫిదా అయిపోతున్నారు. పెళ్లి అయ్యాక.. గ్లామర్ ఇంకాస్త పెరిగిందని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ బ్లాక్ ఔట్ ఫిట్స్ లో గేమ్ ఛేంజర్ బ్యూటీ పిక్స్.. సోషల్ మీడియాను ఒక ఊపు ఊపేస్తున్నాయి. గత కొద్దిరోజులుగా కియారా తల్లి కాబోతుందంటూ వార్తలు వస్తున్నాయి.



# అందాలు చూపుతున్న టిల్లు పోరి

ప్రేమమ్ సినిమాతో సౌత్‌లో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ ప్రేమమ్ సినిమా తో సౌత్ లో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్. చాలా తక్కువ మంది హీరోయిన్స్ స్కిన్ షో చేయకుండా హీరోయిన్స్ గా రాణించగలరు. అందులో అనుపమ పరమేశ్వరన్ ఒకరు అనడంలో సందేహం లేదు. కరీర్ ఆరంభం నుంచి కూడా అనుపమ చాలా తక్కువ స్కిన్ షో చేస్తూ వచ్చింది. నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను చేయడం ద్వారా ఈ అమ్మడు మంచి గుర్తింపు దక్కించుకుంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ తాజా ఫోటోలతో మరోసారి నిరూపించింది. బ్లూ చీర కట్టులో నడుము అందం చూపిస్తూ సెల్ఫీ లకు ఫోజ్ ఇస్తూ ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ రేంజ్‌లో అందంగా ఉన్న అనుపమ ప్రస్తుతం సిద్దు జొన్నలగడ్డతో కలిసి టిల్లు స్క్వేర్ సినిమాలో నటించింది.

# ఏప్రిల్ 1 నుంచి క్రెడిట్ కార్డుల కొత్త రూల్స్....



కొత్త ఆర్థిక సంవత్సరంలో క్రెడిట్ కార్డుల విషయంలో కొన్ని మార్పులు రానున్నాయి. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, యస్ బ్యాంకక్ వంటి ప్రధాన బ్యాంక్‌లు లాంజ్ యాక్సెస్, రివార్డ్ పాయింట్ల విషయంలో మార్పులు తీసుకు వస్తున్నాయి. దీనిపై ఆయా బ్యాంక్‌లు కార్డుదారులకు సమాచారం అందించాయి. ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్‌బీఐ క్రెడిట్ కార్డుల రివార్డ్ పాయింట్ల విధానంలో మార్పులు చేసింది. ఇప్పటి వరకు అద్దె చెల్లింపులపై రివార్డ్ పాయింట్లను అందిస్తున్న బ్యాంక్ ఇకపై ఈ చెల్లింపులకు రివార్డు పాయింట్లను నిలిపివేసింది. ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు వర్తించనున్నాయి. ఎస్‌బీఐ అందిస్తున్న అన్ని అరుమ్, ఎస్‌బీఐ కార్ట్ ఎలైట్, సింప్లీ క్లిక్ కార్డులు వినియోగిస్తున్న వారికి ఈ కొత్త నిబంధన వర్తించనుంది. ఐసీఐసీఐ బ్యాంక్ కూడా కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ విషయంలో నిబంధనలను సవరించింది. రానున్న త్రైమాసికంలో ఈ సదుపాయం పొందాలంటే అంతకు ముందు త్రైమాసికంలో కనీసం 35,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కోరల్ క్రెడిట్ కార్డు, మేక్ మై ట్రిప్, ప్లాటినం క్రెడిట్ కార్డుతో పాటు అన్ని రకాల కార్డులకు ఈ నిబంధన వర్తిస్తుందని తెలిపింది. యస్ బ్యాంక్ కూడా లాంజ్ యాక్సెస్‌లో నిబంధనలను సవరించింది.అంతకు ముందు త్రైమాసికంలో 10,000 వ్యయం చేసిన వారికి లాంజ్ యాక్సెస్ ఇవ్వనుంది. యాక్సిస్ బ్యాంక్ మాగ్నస్ క్రెడిట్ కార్డుపై రివార్డ్ పాయింట్ల, లాంజ్ యాక్సెస్‌తో పాటు వార్షిక రుసుములో కీలక మార్పులు చేసింది. బీమా, గోల్డ్ ఆభరణాలు, ఇంధనం కోసం క్రెడిట్ కార్డు ద్వారా జరిపే చెల్లింపులపై ఇక నుంచి ఎలాంటి రివార్డు పాయింట్లు ఇవ్వడంలేదని తెలిపింది. ఎయిర్ పోర్టు లాంజ్ యాక్సెస్ పొందాలంటే మూడు నెలల్లో కనీసం 50,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక క్యాలెండర్ సంవత్సరంలో దేశీయ, అంతర్జాతీయ లాంజ్‌ల్లోకి కాంప్లిమెంటరీ గెస్ట్ సందర్శనల సంఖ్యను కూడా ఏడాదికి 8 నుంచి 4కు తగ్గించింది.

## 'బీఈ' లో కలరా టీకా ఉత్పత్తి అందరికి అందుబాటులో వాక్సిన్లు



హైదరాబాద్‌కి చెందిన బయోలాజికల్-ఈ సంస్థ మరో కొత్త వ్యాక్సిన్ ఉత్పత్తిని ప్రారంభించనున్నది. ఓరల్ కలరా వ్యాక్సిన్ ఉత్పత్తి కోసం అంతర్జాతీయ వ్యాక్సిన్ ఇన్‌స్టిట్యూట్ (ఐవీఐ), బీఈ మధ్య ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. బీఈ సంస్థకు ఓసీ-వీఎస్‌కు చెందిన టెక్నాలజీని ఐవీఐ సంస్థ ట్రాన్స్‌ఫర్ చేస్తున్నది. సురక్షితమైన, సమర్థవంతమైన, అందరికీ అందుబాటులో ఉండే రీతిలో ఐవీఐ సంస్థ వ్యాక్సిన్లను ఉత్పత్తి చేస్తుంటుంది. అయితే నోటి ద్వారా వేసుకునే కలరా వ్యాక్సిన్ ఉత్పత్తి కోసం గత ఏడాది నవంబర్‌లో ఐవీఐ, బీఈ మధ్య లైసెన్స్ అగ్రిమెంట్ జరిగింది. ఆ ఒప్పందం ఆధారంగా నేటి నుంచి ఐవీఐ సంస్థ టెక్నాలజీ బదిలీ ప్రారంభించింది. బయోలాజికల్ ఈ సంస్థకు చెందిన ల్యాబరేటరీల్లో ఆ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా కలరా వ్యాధి విస్తరిస్తున్నదని, ఈ నేపథ్యంలో అతి తక్కువ ధరకే వ్యాక్సిన్ తయారు చేయాలన్న సంకల్పంతో ఐవీఐ, బీఈ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. టీకా తయారీ కోసం జరిగే టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ 2025 నాటికి ముగుస్తుందని బీఈ సంస్థ తన ప్రకటనలో వెల్లడించింది. ఇండియాతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌కు కావాల్సిన కలరా వ్యాక్సిన్‌ను బీఈ సంస్థే ఉత్పత్తి చేయనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పేదరికంతో ముడిపడి ఉన్న కలరా లాంటి కొన్ని ఇన్‌ఫెక్షన్ వ్యాధులను నియంత్రించేందుకు తాము బీఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఐవీఐ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జీరోమ్ కిమ్ తెలిపారు. కలరా టీకా ఉత్పత్తి కోసం ఐవీఐతో ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషకరంగా ఉందని బయోలాజికల్ ఈ సంస్థ ఎండీ మహిమ ధాట్ల తెలిపారు. కేవలం వ్యాధులను నియంత్రించడమే మా లక్ష్యం కాదు అని, ఐవీఐతో ఒప్పందం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఆ టీకాలను అందుబాటులోకి తీసుకురావడం తమ ఉద్దేశం అని మహిమ పేర్కొన్నారు.

## గింగిరాలు కొడుతున్న రూపాయి..
### వరుసగా ఎనిమిదో రోజూ బక్కచిక్కిన దేశీయ కరెన్సీ



ముంబై, మార్చి 20: రూపాయి గింగిరాలు కొడుతున్నది. వరుసగా ఎనిమిదో రోజు దేశీయ కరెన్సీ బక్కచిక్కింది. అంతర్జాతీయ ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతో బుధవారం కూడా రూపాయి విలువ 16 పైసలు కోల్పోయింది. దీంతో రెండు నెలల కనిష్ఠ స్థాయి 83.19కి పడిపోయినట్లు అయింది. క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా భగ్గుమనడంతోపాటు మిగతా కరెన్సీలు బలహీనపడినప్పటికీ డాలర్‌కు డిమాండ్ ఊపందుకోవడం ఇందుకు కారణమని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 83 వద్ద ప్రారంభమైన డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో 83.19 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివర్లో 16 పైసలు తగ్గి అంతే స్థాయి వద్ద ముగిసింది. మంగళవారం కూడా రూపాయి విలువ 13 పైసలు కోల్పోయిన విషయం తెలిసిందే. దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడంతో కరెన్సీ మార్కెట్లో అలజడి సృష్టించింది. గత రెండు రోజులుగా పతనమైన సూచీలు బుధవారం పెరిగినప్పటికీ ఎఫ్ఐఐలు అమ్మకాలకు మొగ్గుచూపారు. దిగుమతిదారులు ఎగబడి డాలర్లను కొనుగోలు చేయడం వల్లనే రూపాయిపై ఒత్తిడి పెరిగిందని, అలాగే చెల్లింపులకోసం అధికంగా నిధులు వెచ్చించాల్సి రానుండటం కూడా పతనానికి ఆజ్యంపోసిందని రిలయన్స్ సెక్యూరిటీస్ సీనియర్ రీసర్చ్ అనలిస్ట్ శ్రీరామ్ అయ్యర్ తెలిపారు. అలాగే వడ్డీరేట్లపై ఫెడరల్ రిజర్వు సమావేశం జరగనుండటం కూడా ప్రతికూల ప్రభావం చూపిందన్నారు. అలాగే యూరో, పౌండ్ కరెన్సీలు కూడా తగ్గుముఖం పట్టాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి కోలుకున్నాయి. బ్లూచిప్ సంస్థలైన రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటీసీ, ఎస్బీఐ షేర్లకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు దన్నుగా నిలిచాయి.

## 500 పైగా పాయింట్ల లాభంలో సెన్సెక్స్



**ముంబయి :** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సూచీలు రాణించాయి. కీలక వడ్డీ రేట్లను స్థిరంగా కొనసాగిస్తూనే.. ఈ ఏడాదిలోనే మూడుసార్లు వడ్డీ రేట్ల తగ్గింపు ఉంటుందని ఫెడ్ చీఫ్ సంకేతాలు ఇవ్వడం సెంటిమెంట్‌ను బలపరిచింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 22వేల పాయింట్ల ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 72,507.36 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 72,416.03 - 72,882.46 చలించిన సూచీ, చివరికి 539.50 పాయింట్ల లాభంతో 72,641.19 వద్ద ముగిసింది. నిఫ్టీ 175.70 పాయింట్ల లాభంతో 22,014.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.15గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ, ఐసీఐసీఐ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్ షేర్లు మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 85.73 డాలర్ల ఎగువన ట్రేడవుతుండగా.. బంగారం గరిష్ఠ స్థాయికి చేరింది. ఔన్సు ధర 2,207 డాలర్ల ఎగువన కొనసాగుతోంది. అమెరికా కేంద్ర బ్యాంకు తన ప్రామాణిక వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పూ చేయలేదు. 23 ఏళ్ల గరిష్ఠ స్థాయి అయిన 5.25-5.50 శాతంగానే కొనసాగించింది. అయితే, ప్రతికూల పరిస్థితులేవీ లేకపోతే జూన్ నుంచి వడ్డీ రేట్లలో కోత ఉంటుందని ఫెడ్ చీఫ్ సంకేతం ఇచ్చారు. దీంతో ఈ ఏడాది మూడుసార్లు వడ్డీ రేట్లలో కోత ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## మిమ్మల్ని అతి తక్కువ కాలంలోనే కోటీశ్వరులను చేసే స్కీమ్ ఇది.. రోజుకు రూ.200 పెట్టుబడి చాలు...

ఎస్‌ఐపీ పెట్టుబడి అనేక ఇతర ప్రయోజనాలను కలిగి ఉంటుంది. ఇది పెట్టుబడిదారుడిలో పెట్టుబడి క్రమశిక్షణను అభివృద్ధి చేస్తుంది. డబ్బును పొదుపు చేసే అలవాటును ప్రోత్సహిస్తుంది. 100 రూపాయల పెట్టుబడితో దీన్ని ప్రారంభించవచ్చు. పైగా ఈ ఎస్‌ఐపీల్లో ఇతర రకాల మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి రకాలతో పోల్చితే తక్కువ రిస్క్ ఫ్యాక్టర్ ఉంటుంది. కాంపౌండింగ్ రాబడి ఉంటుంది. మ్యూచువల్ ఫండ్స్.. ఇటీవల కాలంలో బాగా వినిపిస్తున్న పేరు. వీటిల్లో పెట్టుబడికి రిస్క్ ఎక్కువ ఉన్నా అధికశాతం మంది పెట్టుబడికి వెనుకాడటం లేదు. మరి ముఖ్యంగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ఎస్‌ఐపీ)ల్లో పెట్టుబడులకు సామాన్య మధ్య తరగతి వారు కూడా మొగ్గుచూపుతున్నారు. వీటిల్లో సాధారణ పథకాలతో పోల్చితే మంచి రాబడి వస్తుండటంతో కొన్ని




సంవత్సరాలుగా ప్రజాదరణ పొందుతున్నాయి. మార్కెట్ పడిపోయినప్పుడు ఎక్కువ ఎన్ఏవీలను కొనుగోలు చేయడం మార్కెట్ పెరిగినప్పుడు తక్కువ కొనుగోలు చేయడం వలన ఎస్ఐపీలు లాభదాయకంగా మారుతాయి.

## సమ్మర్‌లో పెరగనున్న విమాన సర్వీస్‌లు...



ఈ వేసవిలో దేశీయ విమానయాన సంస్థలు వారానికి 24,275 సర్వీస్‌లు నడపనున్నాయి. మార్చి 31 నుంచి వేసవి షెడ్యూల్ ప్రారంభమై అక్టోబర్ 26 వరకు కొనసాగనుంది. గత సంవత్సరం ఇదే కాలంలో నడిపించిన సర్వీస్‌ల కంటే ఈ సారి 6 శాతం పెరిగాయి. ప్రస్తుతం మార్చి 30 కొనసాగనున్న వింటర్ షెడ్యూల్‌తో పోల్చితే సమ్మర్‌లో కేవలం 2.30 శాతం మాత్రమే సర్వీస్‌లు పెరిగాయని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తెలిపింది. ఇండిగో, ఎయిర్ ఇండియా, విస్తారా ఈ సారి ఎక్కువ విమాన సర్వీస్‌లను నడిపించనున్నాయి. స్పైస్ జెట్ మాత్రం వేసవిలో సర్వీస్‌లను వింటర్ కంటే తగ్గించుకుంది. దేశీయ విమానయాన సంస్థలు ఈ వేసవిలో 37 దేశాలకు సర్వీస్‌లను నడిపించనున్నాయి. విదేశీ విమానయాన సంస్థలు మన దేశంలోని 27 విమానాశ్రయాలకు సర్వీస్‌లు నడిపించనున్నాయి. మన దేశ విమానయాన సంస్థలు వారానికి 1,922 అంతర్జాతీయ సర్వీస్‌లు నడిపించనున్నాయి. గత సమ్మర్ కంటే ఇవి 5.1 శాతం ఎక్కువ. ప్రస్తుతం కొనసాగుతున్న వింటర్ షెడ్యూల్‌లో 1,892 సర్వీస్‌లు నడుస్తున్నాయి. దీంతో పోల్చితే వేసవిలో 1.6 శాతం సర్వీస్‌లు పెరగనున్నాయి. ఈ మార్చి 28 నుంచి అంతర్జాతీయ సర్వీస్‌లు ప్రారంభించిన అకాశ ఎయిర్ ఇంకా వేసవి షెడ్యూల్‌ను డీజీసీఏకి సమర్పించలేదు.

## ఫాస్టాగ్‌కు ఇక బైబై..
## టోల్ వసూలుకు జీపీఎస్ ఆధారిత కొత్త విధానం




దేశంలో టోల్ వసూలుకు గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్)ను అమలు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల ప్రకటించారు. దాని ప్రకారం అన్ని టోల్ ప్లాజాలు, టోల్ కలెక్షన్ బూత్ లను తొలగిస్తారు. జీపీఎస్ ఆధారిత వ్యవస్థను అమలు చేస్తారు. దీంతో కొత్త విధానంపై దేశమంతటా చర్చ కొనసాగుతోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. సాధారణంగా మనం జాతీయ రహదారులపై ప్రయాణం చేస్తున్నప్పుడు టోల్ ప్లాజాలు కనిపిస్తాయి. మనం నాలుగు చక్రాల వాహనాల్లో వెళితే ఇక్కడ డబ్బులు చెల్లించాలి. టూ వీలర్, త్రీ వీలర్స్ కు మినహాయింపు ఉంటుంది. టోల్ ప్లాజాల వద్ద టోల్ చెల్లించడానికి వాహనాలు బారులు తీరి ఉంటాయి. అందరూ డబ్బులు కట్టి ముందుకు వెళ్లాలంటే చాలా సమయం పడుతుంది. అందుకు ప్రభుత్వం ఫాస్టాగ్ విధానం ప్రవేశపెట్టింది. దీని ద్వారా ఛాలా సులభంగా టోల్ చెల్లించి, ముందుకు వెళ్లిపోవచ్చు. అయితే ఫాస్టాగ్ టెక్నాలజీకి కూడా ఫుల్ స్టాప్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకుసాగుతోంది. ఫాస్టాగ్ స్థానంలో నూతనంగా జీపీఎస్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థను తీసుకు రాబోతోంది. దేశంలో టోల్ వసూలుకు గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్)ను అమలు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల ప్రకటించారు. దాని ప్రకారం అన్ని టోల్ ప్లాజాలు, టోల్ కలెక్షన్ బూత్ లను తొలగిస్తారు. జీపీఎస్ ఆధారిత వ్యవస్థను అమలు చేస్తారు. దీంతో కొత్త విధానంపై దేశమంతటా చర్చ కొనసాగుతోంది. నాలుగు చక్రాలు, ఆపై పెద్ద వాహనాల నుంచి టోల్ వసూలు చేసేందుకు కొన్నేళ్ల క్రితం ఫాస్టాగ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్ఎఫ్ఐడీ) టెక్నాలజీతో పనిచేసే ఈ విధానం ద్వారా టోల్ ఛార్జీలను ఆటోమేటిక్‌గా వసూలు చేస్తున్నారు. ఫాస్టేజ్ విధానంలో వాహనం విండ్‌షీల్డ్‌పై ఫాస్టేజ్ చిప్ ఆధారిత స్టిక్కర్ ఉంటుంది. వాహనం టోల్ గేట్ మీదుగా వెళ్లినప్పుడు స్కానర్ ఆ ఫాస్టేజ్ స్టిక్కర్‌ను స్కాన్ చేస్తుంది. నిర్థిష్ట మొత్తాన్ని కారు యజమాని ఖాతా నుంచి మినహాయించబడుతుంది. గతంలో టోల్ గేట్ వద్ద కారును ఆపి, నగదు లేదా కార్డు ద్వారా టోల్ చార్జీలు చెల్లించేవారు. దానికి చాలా సమయం పట్టేది. టోల్ ప్లాజాల వద్ద కార్లు, ఇతర వాహనాలు బారులు తీరేవి. ఫాస్టాగ్ విధానంతో ఆ ఇబ్బందులు తప్పాయి. వాహన దారులకు ప్రయాణం సమయం తగ్గింది. ఇప్పుడు ఈ ఫాస్టాగ్ స్థానంలో కొత్త సాంకేతికత వ్యవస్థను తీసుకురావాలని కేంద్రప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో జీపీఎస్ విధానానికి రూపకల్పన చేస్తుంది. కేంద్రం కొత్తగా తీసుకు రానున్న జీపీఎస్ ఆధారిత టోల్ వసూలు గురించి తెలుసుకుందాం. ఈ పద్ధతిలో అన్ని వాహనాలకు జీపీఎస్ తప్పనిసరిగా ఉండాలి. త్రీజీ, జీపీఎస్ కనెక్టివిటీతో మైక్రో కంట్రోలర్ ద్వారా ఈ సాంకేతికతను అమలు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది.

# కవిత అరెస్టుకు తెలంగాణ రాజకీయాలకు సంబంధం లేదు



హైదరాబాద్: మాజీ సిఎం కెసిఆర్ తన కూతురు కవితను అరెస్ట్ చేసినప్పుడు మాట్లాడలేదని, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసినప్పుడు బ్లాక్ డే అంటున్నారని దీని వెనుక మర్మం ఏమిటో చెప్పాలని కేంద్రమంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రశ్నించారు. దీని వెనుక మతలబు ఏమిటో తెలంగాణ ప్రజలకు కెసిఆర్ చెప్పాలన్నారు. శనివారం తమ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కవిత అరెస్ట్‌కు తెలంగాణ రాజకీయాలకు, బిజెపికి, తెలంగాణకు, తెలంగాణ సెంటిమెంట్‌కు ఏమాత్రం సంబంధం లేదని పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంతో కలిసి చేసిన అవినీతికి సంబంధించి కవితను అరెస్ట్ చేశారన్నారు. ఢిల్లీ మద్యం కేసులో కవిత పాత్ర ఉంటనే ఈడీ అరెస్ట్ చేసిందని, ఆమెను దృష్టిలో పెట్టుకొని మద్యం కేసు దర్యాప్తు జరగలేదని వివరణ ఇచ్చారు. కేజ్రీవాల్ ప్రభుత్వంలోని అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ దర్యాప్తు జరిగిందని వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్ట్ చేసిన రోజును చీకటి రోజు అని కెసిఆర్ చెబుతుంటే గురివింద గింజ సామెత గుర్తుకు వస్తుందని ఎద్దేవా చేశారు. మద్యం వ్యాపారం ద్వారా వేల కోట్ల రూపాయలు సంపాదించాలనే ఎత్తుగడలు వేసిందన్నారు. ముఖ్యమంత్రులు లిక్కర్ స్కాంకు పాల్పడితే బ్లాక్ డే అవుతుందా అని ప్రశ్నించారు. ఢిల్లీలో జరిగిన మద్యం కుంభకోణానికి మా కుటుంబానికి సంబంధం లేదని, కేజ్రీవాల్‌కు, ఆ ప్రభుత్వానికి కూడా ఈ కుంభకోణంతో సంబంధం లేదని మాజీ కెసిఆర్ అని నిలదీశారు. తాను సవాల్ చేస్తున్నానని మద్యం వ్యవహారంలో ఆప్ అవినీతికి పాల్పడిందని, వందల కోట్లు చేతులు మారాయని దీనిని నేను ఆధారాలతో నిరూపిస్తాను కెసిఆర్ కాదని నిరూపించగలరా అని సవాల్ విసిరారు. అమరవీరుల స్థూపం వద్దకు వస్తావా ప్రెస్ క్లబ్ వద్దకు వస్తావా చెప్పాలన్నారు. అయినా మద్యం అంశంపై అమరవీరుల స్థూపం వద్ద చర్చించడం తమకు ఇష్టం లేదన్నారు.

**కేజ్రీవాల్ అరెస్టను దేశ ప్రజలు సమర్థిస్తున్నారు:**

బీరు, బ్రాండీ వ్యాపారం చేస్తే ఆ వ్యాపారంలో అక్రమాలకు పాల్పడితే ప్రజాధనం దోపిడీ చేస్తే అందుకు అరెస్ట్ చేస్తే అక్రమం ఎలా అవుతుందో చెప్పాలన్నారు. తెలంగాణలో దోచుకున్నట్లు ఢిల్లీలో దోచుకోవాలని భావించారని ఆరోపించారు. బిఆర్ఎస్, ఆప్ నేతలు సానుభూతికోసం ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. సామాన్య ప్రజలు, విజ్ఞులు, మేధావులు అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. కేజ్రీవాల్ అరెస్టును అందరూ సమర్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ఆచరిస్తుందని, దేశం అనుసరిస్తుందని పలికారని మద్యం అక్రమాలు చూస్తే అది నిజమే అనిపిస్తోందన్నారు. ఇక్కడ కెసిఆర్ ఆచరిస్తే కేజ్రీవాల్ అనుసరించారని ఎద్దేవా చేశారు. ఆప్, కవిత చేసిన కుట్రలకు బిజెపిని విమర్శించడం సరికాదన్నారు. ఢిల్లీ మద్యం కేసులో తన కుటుంబ సభ్యులకు భాగస్వామ్యం లేదని కెసిఆర్ చెప్పగలరా అని ప్రశ్నించారు. ఈ కేసులో పలువురు నిందితులు అప్రూవర్‌గా మారినట్లు చెప్పారు. ఢిల్లీలో తీగలాగితే హైదరాబాద్‌లో డొంక కదిలిందని ఎద్దేవా చేశారు.

# ఇండియా కూటమి ఫిల్టర్ కాఫీ లాంటిది



కోల్‌కత: లోక్‌సభ ఎనికల ముందు వేగంగా పుంజుకుంటున్న ప్రతిపక్ష ఇండియా కూటమిని ఫిల్టర్ కాఫీగా టిఎంసి సీనియర్ నాయకుడు, అసన్‌సోల్ ఎంపి శత్రుఘ్న సిన్హా అభివర్ణించారు. కాంగ్రెస్‌ను తక్కువగా అంచనా వేయరాదని, రాజకీయాలలో కిందపడి లేచిన చరిత్ర ఆ పార్టీకి ఉందని ఆయన అన్నారు. విప్లవాత్మకమైన యాత్రలను నిర్వహించినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆయన అభినందిస్తూ అయితే లోక్‌సభ ఎన్నికల ఫలితాల తరువాత పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ గేమ్ చేంజర్‌గా మారనున్నారని ఒక వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల బాండ్లను బిజెపి చేపట్టిన భారీ కుంభకోణంగా, బెదిరింపు వసూళ్ల రాకెట్‌గా ఆయన అభివర్ణించారు. ఎన్నికల బాండ్ల రూపంలో బిజెపి సాగించిన బెదిరింపు, బ్లాక్‌మెయిల్ కుంభకోణాన్ని బట్టబయలు చేసేందుకు ప్రతిపక్షాలకు లభించిన గొప్ప అవకాశం ఏడు దశల ఎన్నికలని ఆయన అన్నారు.

ఈ ఎన్నికలలో బిజెపి ఓటమి ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. సిబిఐ, ఇది, ఐటి మద్దతు ఎన్‌డిఎకి ఉంటే ప్రజల మద్దతు ఇండియా కూటమికి ఉందని ఆయన అన్నారు. ఇండియా కూటమికి భాగస్వాములు లేరని చాలా మంది భావిస్తున్నారని, కాని ప్రజలే దానికున్న అతిపెద్ద అండదండలని ఆయన చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఇండియా కూటమి బలం బాగా పుంజుకుంటోందని ఆయన చెప్పారు. సమాజ్‌వాది పార్టీకి చెందిన అకిలేష్ యాదవ్, ఆర్‌జెడికి చెందిన తేజస్వి యాదవ్ వంటి చాలామంది నాయకులతో ఏర్పడిన ఇండియా కూటమిని ఫిల్టర్ కాఫీగా ఆయన అభివర్ణించారు. ఈ ఫిల్టర్ కాఫీ ఇతర పార్టీలతో పోలిస్తే చాలా బాగుంటుందని ఆయన చెప్పారు. ఎన్నికల తర్వాత ఇంకా చాలామంది నాయకులు ఇండియా కూటమిలో చేరతారని ఆయన అంచనా వేశారు.

ఇండియా కూటమికి కాంగ్రెస సారథ్యం వహించడాన్ని ఆప్, టిఎంసి వంటి పార్టీలు వ్యతిరేకించడాన్ని గురించి ప్రశ్నించగా ఏ ప్రతిపక్ష కూటమికైనా కాంగ్రెస్ వంటి అతి పెద్ద పార్టీ అండ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ఒక జాతీయ పార్టీ అని, ఆ పార్టీని పక్కనపెట్టలేమని ఆయన చెప్పారు. ఆ పార్టీకో చరిత్ర ఉందని, కిందపడినా మళ్లీ లేచిన చరిత్ర ఆ పార్టీకి ఉందని ఆయన చెప్పారు. 2019లో కూడా ప్రతిపక్షాలలో ఆ పార్టీకి వచ్చిన ఓటు శాతం ఎక్కువని ఆయన చెప్పారు. ఆప్, టిఎంసి జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో భాగస్వాములైనప్పటికీ పంజాబ్, బెంగాల్ వంటి రాష్ట్రాలలో ప్రతిపక్ష కూటమిలో ఎందుకు పొత్తులు కుదరలేదని ప్రశ్నించగా కొన్ని రాష్ట్రాలలో క్షేత్ర స్థాయిలో పొత్తులు కుదరకపోవడానికి కారణం ప్రతిపక్ష స్థానాన్ని బిజెపి భర్తీ చేయకూడదన్న ఉద్దేశంతోనేనని ఆయన చెప్పారు.

అధికారికంగా పొత్తులు కనిపించకపోయినప్పటికీ బెంగాల్ ఎన్నికలలో మమతా బెనర్జీ ప్రభంజనం సృష్టించవచ్చని ఆయన చెప్పారు. కొన్ని రాష్ట్రాలలో ప్రతిపక్ష కూటమిలో పొత్తులు లేనప్పటికీ ఎన్నికల తర్వాత అవి ఒక దగ్గరకు వచ్చే అవకాశం లేకపోలేదని ఆయన చెప్పారు. లోక్‌సభ ఎన్నికలలో బిజెపి ఒంటరిగానే 370కి పైగా సీట్లు గెలుస్తుందని, ఎన్‌డిఎ కూటమికి 400కి పైగా సీట్లు లభిస్తాయంటూ బిజెపి చేస్తున్న ప్రకటనలను ఆయన ఎద్దేవా చేశారు. ఈ ప్రకటనలు బిజెపి కూటమి నిస్పృహతను తెలియచేస్తున్నాయని సిన్హా వ్యాఖ్యానించారు. మోసపూరిత చర్యలతోనే ఈ సంఖ్యను బిజెపి సాధించగలదని ఆయన ఆరోపించారు. కర్నాటక, మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సాగించిన బేరసారాల తరహాలోనే ఇప్పుడు కూడా చేస్తే అది సాధ్యం కావచ్చని లేనిపక్షంలో ఆ పార్టీకి 150 నుంచి 185 స్థానాలు మాత్రమే దక్కుతాయని ఆయన జోస్యం చెప్పారు.

# గుజరాత్‌లో పోటీ నుంచి తప్పుకున్న బిజెపి అభ్యర్థులు

అహ్మదాబాద్: గుజరాత్‌కు చెందిన ఇద్దరు బిజెపి లోక్‌సభ అభ్యర్తులు వ్యక్తిగత కారణాలతో తాము పోటీ చేయలేమని శనివారం ప్రకటించారు. వడోదర, సబర్‌కాంత నియోజకవర్గాలకు చెందిన బిజెపి అభ్యర్తులు తమ నిరాసక్తతను వెల్లడించారు. వడోదర స్థానానికి చెందిన సిట్టింగ్ ఎంపి రంజన్ భట్‌ను మరోసారి అభ్యర్థిగా బిజెపి నిర్ణయించింది. అయితే తాను పోటీ చేయడానికి ఇష్టపడడం లేదని ఆమె ప్రకటించారు. రంజన్ భట్ అభ్యర్థిత్వాన్ని బిజెపిలోని కొన్ని వర్గాలు వ్యతిరేకించడంతో ఆమె ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆమె ప్రకటన వచ్చిన కొద్ది గంటలకే సబర్‌కాంత్‌కు చెందిన బిజెపి అభ్యర్థి భికాజీ ఠాకూర్ కూడా పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. 2014లో ప్రధాని నరేంద్ర మోడీ ఖాళీ చేసిన లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో రంజన్ భట్ పోటీ చేసి గెలుపొందారు. 2019లో కూడా ఆమె అదే స్థానం నుంచి గెలుపొందారు. ప్రస్తుత ఎన్నికల్లో సైతం బిజెపి ఆమెకు అదే స్థానాన్ని కేటాయించింది.




గుజరాత్‌లోని 26 లోక్‌సభ స్థానాలకు ఒకే దశలో మే 7న ఎన్నికలు జరగనున్నాయి. 2014, 2019 ఎన్నికలలో బిజెపి గుజరాత్‌లోని అన్ని స్థానాలను గెలుచుకుంది.

# నిధులు లేకుండా ఏ పార్టీ బతకలేదు: నితిన్ గడ్కరీ



అహ్మదాబాద్: నిధులు లేకుండా రాజకీయ పార్టీని నడపడం సాధ్యం కాదని, మంచి ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఎన్నికల బాండ్ల పథకాన్ని 2017లో ప్రవేశపెట్టిందని కేంద్ర మంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు నితిన్ గడ్కరీ తెలిపారు. సుప్రీంకోర్టు ఇటీవల ఎన్నికల బాండ్ల పథకాన్ని రాజ్యాంగ వ్యతిరేకంగా పేర్కొంటూ రద్దు చేసిన విషయం తెలిసిందే. కాగా..ఈ విషయమై సుప్రీంకోర్టు తదుపరి మార్గదర్శకాల గురించి చర్చించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సమావేశం కావాలని గడ్కరీ సూచించారు. గుజరాత్‌లోని గాంధీనగర్ సమీపంలోని గిఫ్ట్ సిటీలో ఒక మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో శనివారం పాల్గొన్న గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. అరుణ్ జైట్లీ కేంద్ర మంత్రిగా ఉన్నపుడు ఎన్నికల బాండ్లపై జరిగిన చర్చలో తాను కూడా పాల్గొన్నానని ఆయన తెలిపారు. నిధులు లేకుండా ఏ రాజకీయ పార్టీ మనుగడ సాగించలేదని ఆయన చెప్పారు. కొన్ని దేశాలలో ప్రభుత్వాలే రాజకీయ పార్టీలకు నిధులు సమకూరుస్తాయని, కాని భారత్‌లో అటువంటి విధానం లేదని ఆయన తెలిపారు. అందుకే రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు ఈ విధానాన్ని ఎంచుకున్నామని ఆయన తెలిపారు. ఎన్నికల బాండ్లను ప్రవేశపెట్టడం వెనుక ఉన్న ప్రదాన ఉద్దేశం రాజకీయ పార్టీలకు నేరుగా నిధులు రావడంతోపాటు అధికారంలో ఉన్న పార్టీ మారినప్పుడు సమస్యలు వస్తాయన్న కారణంగానే దాతల పేర్లు వెల్లడి కాకుండా నిబంధనలు విధించడం జరిగిందని ఆయన వివరించారు. ఒక కార్యక్రమాన్ని ఫైనాన్స్ చేసేందుకు మీడియా సంస్థకు స్పాన్సరర్ ఎంత అవసరమో ఒక రాజకీయ పార్టీ నడపడానికి నిధులు కూడా అంతే అవసరమని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకోవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికలలో ఎలా పోటీ చేస్తాయని ఆయన ప్రశ్నించారు. పారదర్శకతను తీసుకురావడానికి ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆయన చెప్పారు. ఎన్నికల బాండ్లను తీసుకురావడంలో తమ ఉద్దేశం మంచిదేనని ఆయన చెప్పారు. అందులో లోపాలు ఏవైనా ఉంటే వాటిని సరిదిద్దాలని సుప్రీంకోర్టు తమకు సూచించవచ్చని, పార్టీలన్నీ సమావేశమై ఏకగ్రీవంగా వాటిపై చర్చించి నిర్ణయం తీసుకోవచ్చని ఆయన అన్నారు. మన దేశ ప్రయోజనాలు, విలువలతో కూడిన ప్రజాస్వామ్యం కోసం రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చడానికి పారదర్శక మార్గాన్ని కనుగొనాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఆయన చెప్పారు. నిధులు లేకుండా ఏ పార్టీ ఎటువంటి కార్యకలాపాలను చేపట్టలేదని గడ్కరీ అభిప్రాయపడ్డారు.

# సీఎం రేవంత్ రెడ్డికి బాల్క సుమన్ లేఖ.. టెట్ అభ్యర్థుల కోసం..

బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగా లేఖ రాశారు. టెట్ పరీక్ష ఫీజుకు సంబంధించిన ఈ లేఖలో ప్రస్తావించారు. పరీక్ష ఫీజు భారాన్ని తగ్గించాలని కోరారు. గతంలో టెట్ పరీక్ష ఫీజు ఒక పేపర్‌కి రూ. 200, రెండు పేపర్లకు రూ. 300 ఉండేదని.. కానీ ఇప్పుడు ఒక పేపర్‌కి రూ. 1000, రెండు పేపర్లకు రూ. 2000 పెంచడం వల్ల అభ్యర్థులపై భారం పడుతుందని సుమన్ లేఖలో పేర్కొన్నారు. అలాగే కేవలం 11 జిల్లా కేంద్రాల్లోనే టెట్ పరీక్ష ఉంటుందని ప్రకటించడంపై కూడా బాల్క సుమన్ లేఖలో ప్రస్తావించారు. 11 జిల్లా కేంద్రాల్లోనే కాకుండా 33 జిల్లా కేంద్రాల్లో నిర్వహించాలని ఆ లేఖలో తెలిపారు. 11 జిల్లాల్లోనే కేంద్రాలు ఏర్పాటు చేస్తే మిగతా జిల్లాల విద్యార్థులు ఇబ్బందులు పడతారని తెలిపారు. వారికి దూరభారంతో పాటు ఆర్థికభారం కూడా అవుతుందన్నారు. కాబట్టి 7 లక్షల మంది నిరుద్యోగుల సమస్యను అర్థం చేసుకొని ఫీజులు తగ్గించాలని, పరీక్ష కేంద్రాలను 33 జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని కోరారు.








వికలాంగులకు ఉచిత న్యాయ సలహాలు అందించి, వారికి చేయూతగా నిలిచిన...

# ప్రముఖ హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్



హైదరాబాద్ (గరుడ వార్త) : వికలాంగులు శారీరికంగా బలహీనంతో వివక్షకు గురైతు, సమస్యలను ఎదుర్కోలేక మానసికంగా బాధపడుతూ, ఆర్థికంగా బలహీనమై తగిన న్యాయం అందుకోలేక పోతున్నారని ఆవేదనతో ఉచిత న్యాయ సలహా శిబిరం ఏర్పాటు చేసినట్లు రాపోలు భాస్కర్ హైకోర్టు న్యాయవాది తెలిపారు. ముఖ్యంగా వ్యక్తిగత దాడులు, కుటుంబ సమస్యలు, అన్న దమ్ముల ఆస్తి పంపకాలో అవకతవకలు, భార్యా బాధితులు, ఇంటిప్రక్క వారి వేధింపులు, వికలత్వం పేరుతో కించపరచడం, అధికారుల నిర్లక్ష్యం, ధరణి పట్టాలో లోపాలు, వికలాంగుల భూమి కబ్జా, ఆస్తి పంపకాలలో వికలాంగులకు అన్యాయం లాంటి ఏన్నో సమస్యలతో సతమతమవుతున్న వికలాంగులకు వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకుగాను వారికి సూచనలు సలహాలను హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ తెలియజేశారు. వికలాంగులకు ఉచిత న్యాయ సలహాల శిబిరం కార్యక్రమానికి దిల్ సు క్ నగర్, గడ్డియన్నారం, కళ్యాణ్ నగర్ లోనున్న ఆర్.బి లా ఫార్మ్ ఇందుకు వేదిక అయింది. ఈ సదవకాశాన్ని ఎంతోమంది వికలాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు. వచ్చిన కేసులను నమోదు చేసుకొని, రిట్, పిటిషన్లు వేసి హైకోర్టు, జిల్లా వికలాంగుల ప్రత్యేక కోర్టుల ద్వారా వికలాంగులకు పూర్తి న్యాయం కోసం తన వంతు స్వచ్ఛందంగా సహాయం చేయనున్నట్లు తెలిపారు. ఇరు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన వికలాంగులు వారు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమశ్యలను న్యాయవాదికి తెలియజేసి, న్యాయ సలహా తీసుకున్నారు. ఈ శిబిరంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు నల్గొండ శ్రీను, జవాబు చానల్ న్యూస్ ఎడిటర్ మల్లేష్, వికలాంగుల రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు హబీబ్ మియా, బదిరుల మాట వినికిడి లోపం వ్యక్తుల సంఘం ప్రతినిధులు బాలు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com